Regd No. N. 45 / M 3813

విడిపత్రిక ౦-౧-౨

గోలకొండపత్రిక

౧౦౨౪౮౫ ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైద్రాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ చిత్రభాను శ్రావణ శు॥ ౧ (౭-౧౧-౧౩౫౧ ఫ.) గురువారము ● సంచిక ౬౯

కాంగ్రెసుపై ఇండియా ప్రభుత్వ చర్యలు

గాంధిమహాత్ముడు అరెస్టైనవిధము

కాంగ్రెసుసంఘములపై శాసననిషేధము

కాంగ్రెసు కార్యసమితి అఖిలభారత కాంగ్రెసు పరిషత్తు అనుసంస్థలు బొంబాయిలో పనిచేయుచున్నంతకాలము శాసనవిరుద్ధములని బొంబాయి ప్రభుత్వము వారు ఆజ్ఞచేసినారు- బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసుసమితి గుజరాతు రాష్ట్రీయ కాంగ్రెసుసమితి మహారాష్ట్ర కాంగ్రెసుసమితి కర్ణాటక కాంగ్రెసుసమితికూడ శాసనవిరుద్ధములని ఒక ప్రత్యేకపు ఆజ్ఞ బొంబాయి ప్రభుత్వముచే చేయబడినది- ఈ నిషేధమునకు కారణము సదరు సంఘములు ఇప్పుడు అమలులోనున్న దేశాసనములను ఉల్లంఘించుటయు శాసనముల నడుపు చేయుటకై ఆటంకము కలిగించుటయు ఉద్దేశ్యములు గాగల ఉద్యమమును జరిపించుట పనిలో దిగియుండుట యని ఆజ్ఞలో తెలుపబడినది- ఈ ఆజ్ఞ జారీచేయబడినతర్వాత ఇప్పుడు అఖిలభారత కాంగ్రెసు పరిషత్తుసమావేశముకొరకై బొంబాయి నగరములో గోవాలియాటాంకు మైదానము పైన నిర్మించబడిన పెండాలులో అఖిలభారత కాంగ్రెసుపరిషత్తు ఆఫీసున్న భాగము కాంగ్రెసుభవనము "దాదాభాయి మంజిల్" "విఠల్ సదనము" "సరోజిని కుటీరము" విఠల్‌భాయి పటేలు రోడ్డునందు కాంగ్రెసుభవనము ప్రక్కనున్న "జిన్నాహాలు" వీటిని బొంబాయి ప్రభుత్వమువారు ఆక్రమించినారు- బొంబాయినగరములో వసన్తి పోలీసు కమిషనరుయొక్కయు బొంబాయిరాష్ట్రమందలి తక్కినభాగములలో నైనచో జిల్లామేజిస్ట్రేటు యొక్కయు అనుమతిలేకుండ ఊరేగింపులను సభలను జరుపరాదనియు ఎవరుగాని ఇట్లు అనుమతిలేకుండ జరిపెడి ఊరేగింపులలో గాని సభలలో గాని పాల్గొనరాదనియు కూడ ఆజ్ఞలు బొంబాయి ప్రభుత్వమువారిచే చేయబడినవి-

మహాత్ముని అరెస్టు

గాంధిమహాత్ముని వారి కార్యదర్శి మహదేవ దేశాయిగారిని మీరాబెనును అరెస్టు చేయుటకు బొంబాయి ప్రభుత్వమువారి ఆజ్ఞను తీసికొని బొంబాయి నగరపు పోలీసు కమిషనరుఅగు హెచ్-ఇ-బట్లరుగారు ఇద్దరు పోలీసు అధికారులతో ఆగస్టు ౯ తారీఖు తెల్లవారి ౫ గంటలకు మహాత్ముడు ఉండు బిర్లాభవనమునకు కారులో పోయిరి-ఆ భవనపు గేటు మూసియుండెను- పోలీసు అధికారులు గేటు ద్వారపాలకుడు ఇంటిలోనికి వెళ్ళి ఎవరో వచ్చి బయట వేచియున్నారని చెప్పెను- మహాదేవదేశాయిగారు బయటికి వచ్చి పోలీసు అధికారులకు స్వాగతమిచ్చి లోనికి గొంపోయెను- పోలీసు కమిషనరు తాను వచ్చిన కార్యము తెలిపి, గాంధిగారిని గాంధిగారి కార్యదర్శియగు ప్యారీలాల్ గారిని అరెస్టు చేయుటకు ఆజ్ఞలున్నవని వారలు మా కారులో రైలుస్టేషనుకు రావలెనని తెలిపిరి- కాని ఆ యిద్దరు బిర్లాభవనమందే నిలచి పుటముండవలెనని చెప్పిరి- దేశాయిగారు గాంధి మహాత్ముని ప్రయాణమునకై కావలసినవాటిని సిద్ధము చేసికొనుటకు ఎంతకాలము పట్టునని అడిగిరి- అందుకు కమిషనరుగారు అర్ధగంట వ్యవధి నిచ్చిరి-

పోలీసు కమిషనరు కారులో బిర్లాభవనమునకు వచ్చినపుడు మహాత్ముడు నిద్రపోయియుండెను- అఖిలభారత కాంగ్రెసుపరిషత్తులో రాత్రి చాలా రెండు గంటలసేపు వారిచ్చిన ఉపన్యాసము నిన్నటి రాత్రి వారు తమకువచ్చిన లేఖలకు ప్రత్యుత్తరములను వ్రాయుటలో వహించిన చాల శ్రద్ధయు మహాత్మునికి శ్రమ కలిగించినవి- ఉపవాసంతో రాత్రి చాల ప్రొద్దుపోయి మహాత్మునికి స్వల్పముగా నిద్రపట్టిందిరట- ఆయనను వారు ఎప్పటివలె ప్రార్థనకై లేపుటకు ౪ గంటలకే లేచి పడకమీదనే ప్రార్థన చేసికొనిరి-

పోలీసు అధికారులు తమను అరెస్టు చేయవచ్చి అర్ధ గంటలో సిద్ధము కండని కోరినారని తెలిపినప్పుడు నే మహాత్ముడు మేకపాలు పండ్లరసము సేవించెను- మహాత్ముని అనుచరులును బిర్లాగారి యింటివారలును ఒకచోట చేరి మహాత్మునికి ప్రియమగు "వైష్ణవ జనతో తేనే కహియే" అను గీతమును పాడిరి తర్వాత మహాత్మునికి ప్రియమగు ఖురాను గీతమును పాడెను- గాంధిగారు తమవద్ద ఉంచుకొనుటకు ఆశ్రమ భజనావళిని, భగవద్గీతను ఖురానును 'ఆశ్రమగీతము' అను ఒక పుస్తకమును రాటమును వచ్చుకొనిరి- వారికి బిర్లాయింటివారలు పూలమాలలు వేసిరి- వారి నొసటను కుంకుమ పెట్టిరి- మహాత్ముడు మెట్లుదిగి పోలీసు కమిషనరు గారిని చేరబోయిరి- కమిషనరుగారును మహాత్ముడును ఒక కారులో ఎక్కిరి- మహాదేవదేశాయి, మీరాబెనులు వేరొక కారులో ఎక్కిరి- అంతట ఆ కారులు రైలుస్టేషనుకు పోయినవి-

కాంగ్రెసు అధ్యక్షుడగు మౌలానా ఆజాదుగారు భూలాభాయిదేశాయిగారి యింటిలోను సరోజినినాయుడుగారిని మలబారుహిల్ వద్ద మ్యాడం సోఫియా వాడియాగారి యింటిలోను పోలీసు అరెస్టు చేసిరి- పిదప గాంధీ పండిత జవహర్లాలు నెహ్రూ వల్లభ్‌భాయి పటేలు, డాక్టర్ సయ్యద్ మహమూద్ ఆసఫ్ అలీ, శంకరరావుదేవు, భోగరాజు పట్టాభి సీతారామయ్య, జె బి కృపలానీలను కాంగ్రెసు కార్యసమితి సభ్యులు అరెస్టుచేయబడిరి-

ఇంకను అరెస్టు చేయబడినవారిలో ముఖ్యులు బొంబాయిరాష్ట్రపు కాంగ్రెసువారలు, వారలలో ఇపుడు బొంబాయి మేయరుగా ఉంటున్న కాంగ్రెసు (సోషలిస్టు) ఆయూసుఫ్ మెహరలీ, బొంబాయి రాష్ట్రములో ఇదివరకు కాంగ్రెసు మంత్రివర్గమందు ప్రధానిగనుండిన బి-జి-ఖేరు ఆ దేమంత్రివర్గమందు మంత్రిగనుండిన మురార్జీ దేశాయి, యం-వై-నూరి, బొంబాయిరాష్ట్ర కాంగ్రెసు సంఘముయొక్క అధ్యక్షుడగు జాగీర్దార్ టి-మాష్టర్, ఆదేసంఘపు కార్యదర్శులగు యస్-కె-పటేలు ఈశ్వర్ బాయ్ పటేలు ఆదేసంఘపు కోశాధికారియగు భవాన్జి కె-భిండి-డ పి-హాతికింగ్ సోఫియా ఖాన్ పటేలు రాంశాబాయ్ వెంగి పార్కరి గారిసతి మణిబేన్ పటేలు సర్వ మౌలానా ఆజాదుగారి కార్యదర్శియగు అజ్మల్ ఖాన్, పూర్వము సంయుక్త రాష్ట్రము మందు

కాంగ్రెసు మంత్రివర్గమందు ప్రధానిగనుండినపండిత గోవిందవల్లభపంత్ గారలు గలరు- వీరలందరును తెల్లవారుమున నే అరెస్టుచేయబడి కారులలో విక్టోరియాటర్మినసు స్టేషనుకు గొనిపోబడిరి- అక్కడ వారలందరును ఒక స్పెషల్ రైలుబండిలో గొనిపోబడిరి-

ఈ కాంగ్రెసు నాయకులను బొంబాయినుండి తీసికొనిపోవుచున్న సమయములో గోవాలియాటాంకు మైదానములో కాంగ్రెసు పతాకవందనము విద్యార్థినుల పండిత నెహ్రూగారి ఉపన్యాసము జరుగునని అదివరకు తెలుపబడియుండుటవలన చాలమందిజనము అక్కడ చేరిరి- నాయకుల అరెస్టుల సంగతి తెలిసి జనులు ఆగ్రహము పొందిరి- పోలీసువారు జనుల గుంపును తరిమివేసిరి- ఈ సమయము కాంగ్రెసు పతాక వందనమునకై ఆదే మైదానమందు అఖిలభారత కాంగ్రెసుపరిషత్తు పెండాలువద్ద కాంగ్రెసు వాలంటీరులను దేశసేవకులను చాలమంది గూడిరి- అంతనపూర్వము పోలీసులు ఆ మైదానమును ఆక్రమించి అక్కడ జనులు చేరరాదని హెచ్చరించిరి-అసఫాలీ సతి కాంగ్రెసు పతాకమును ఆరోహించి నాయకుల అరెస్టు సంగతి వివరించెను-వారలను పోలీసులు గుంపులు చెదరిపొమ్మని రి-జనము వినకుండుటవలన పోలీసులు లాఠీప్రయోగము చేసి వారలను తరిమివేసిరి-

ఆ దినము తెల్లవారుమున బొంబాయి రాష్ట్రములోని పూనా, అహమ్మదాబాదు నగరములయందుకూడ, కాంగ్రెసు ముఖ్యుల అరెస్టులు జరిగినవి అహమ్మదాబాదులో బొంబాయి అసెంబ్లీ స్పీకరుయగు జి-వి-మావలంకార్ గారితో సహా ౧౭మంది కాంగ్రెసువారలు అరెస్టుచేయబడి సబర్మతి జైలుకు గొనిపోబడిరి-అహమ్మదాబాదు కాంగ్రెసు భవనమును పోలీసులాక్రమించిరి- గాంధి గారిని కాంగ్రెసు కార్యసమితి సభ్యులను విచారణలేకుండ బంధములో నుంచెదరని బొంబాయి ప్రభుత్వము ప్రకటించినది-

మధ్యరాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

మధ్యరాష్ట్రములలో కాంగ్రెసు సంస్థలు శత్రుంబాధకమగుసంస్థలు ఆక్రమసంఘములని ప్రకటించుచు అసెంబ్లీనాడు రాష్ట్ర ప్రభుత్వము గజెటులో ప్రకటించిరి-ఇదు కాంగ్రెసు సోషలిస్టు పార్టీ, హిందూస్థాన్ రెడ్ ఆర్మీ సంస్థలుకూడ చేర్చబడినవి-

బొంబాయిలో తుపాకుల కాల్పులు

బొంబాయినగరంలో విద్యార్థుల ఊరేగింపులు, దుకాణముల మూసుట మొదలగు జరిగెను-ఈ సందర్భములో అల్లరులు జరుగగా పోలీసువారు-స్థలములలో దాదాపు దజను సార్లు కాల్పులు జరిపి కాల్చగా ౭౦మంది గాయపడిరి- ౫ గురు చచ్చిరి- భాష్పవాయువు కొన్నిచోట్ల ప్రయోగించిరి-లాఠీప్రయోగములుకూడ జరిగెను, గరకుండి మొత్తము ౩౦౦ మంది అరెస్టు చేయబడిరి- గాంధిమహాత్మునికి బదులు ౧౦ తారీఖు సాయంత్రం శివాజీ పార్కులో సభలో ఉపన్యసించవలసియుండగా కారణముచే కస్తూరిబాయి గాంధిని ప్యారీలాల్ గారి తల్లియగు సుశీలా నాయర్ గారిని అరెస్టుచేసి పూనాకు కొనిపోయిరి-

గాంధీమహాత్ముని కడపటి ఉపన్యాసము

౫ వ పేజీ తరువాయి

మతసఖ్యమునందు నమ్మకము

హిందుస్థానీలో మాట్లాడుచు గాంధిమహాత్ముడు ఇట్లు చెప్పెను

ఈ తీర్మానమును అంగీకరించినందుకు అభినందించుచున్నాను. ఇందుకు ప్రతికూలముగా ఉన్నవారికిగూడ నా అభినందనములు నమ్మకవిధముగా అచరించుట చాలగొప్పదియగును. వారు నేను చెప్పినట్లు చేసినందుకు సంతోషము ఈ తీర్మానములో చేసిన సూచనలు లోపభూయిష్ఠములుగా ఉండవచ్చును ప్రతిదానికియే ఒక లోపము ఉండనే ఉండును సత్యమునెప్పుడుపూర్ణత్వమును పొందలేదు మౌలానాసాహెబు జవహరుగారలు ఈ తీర్మానపు అంతరార్థమును మీకు వివరించిరి

ఒకప్పుడు మహమ్మదీయు లందరును కూడ భారతదేశము తమ మాతృభూమి అని చెప్పుచుండెడివారు-అలీసోదరులు ఆట్లే అనుకొనిరి-అందులో అసత్యమేమియు లేదు కాంగ్రెసు ఈ ఖిలాఫతు పనిజేయుచో అది నా జీవితకాలంలో నే సాధ్యము కావలెనని వేలకొలది హిందువులు మహమ్మదీయులు నాతో చెప్పిరి నేను చిన్నతనమునుండియు హిందూముస్లిం సఖ్యములోను మతసఖ్యములోను నమ్మకమున్నవాడను- ముస్లిములంటే నాకేమా ద్వేషము లేదు- నేను రద్దనికూడ ద్వేషించను జిన్నా గారొకప్పుడు కాంగ్రెసువారే- ఇప్పుడు తప్పుదారిలో పడినారు- వారికి భగవంతుడు పూర్ణాయుర్దాయము కలిగి నాతరువాత జీవించియుండునట్లు ప్రార్థించుచున్నాను- ఒకప్పటి సైనిక సేవ ఆదురదృష్టము గాని ముస్లిములకు గాని అపచారము చేయలేదని తెలుసుకొనుటకో నాకు అదనియే నమ్ముదును-

ప్రపంచమునాల్గు పరస్పరవిరుద్ధమతముల వల్ల మతవిభేదము ముస్లింసోదరులు దేశభక్తులై యుండి అసమ్మతితో బాధించుకొనని ప్రార్థించుచున్నాను-పాకిస్తాన్ సమస్యను ఒక న్యాయసభికి ఇచ్చి పంచాయతీ చేయించవలెనని కోరుచుంటాను-ముస్లింలీగు ముందు కొప్పుకొనకపోతే తాము చెప్పదలచిన్నదానికి యొకటి నిర్బంధముగా ఇప్పుడు అంగీకారమునకు ఎందరు ముస్లిములుందురు తమ పాకిస్తాను విధానాన్ని అంగీకరించేటట్లు చేయగలము

రాజేంద్రబాబు

బీహారులో డాక్టర్ రాజేంద్రప్రసాదు గారిని ౧౦ తేదీని ౧౧ గంటలకు అరెస్టుచేసి తీసికొనిపోయిరి-వారికి పూలహారములను ప్రజలు వేసిరి కొందరు వారి పాదములకు వందనము చేసిరి-

పంజాబులో లాహోరులో అరోజు నామంది కాంగ్రెసు నాయకులు అరెస్టుచేయబడిరి- బహిరంగసభలు ఊరేగింపులు నిషేధించబడెను-

అట్లాచేయుటలేకుంటే ఒకరికొకరికి తగాదాలున్నందు-అవి జాదాన్ని చూస్తూ జీవించుట సాధ్యము లేదు-హిందూముస్లింసఖ్యము సాధ్యము కానిది-పాకిస్తాన్ కూడను ఇప్పుడు నిర్ణయించడానికి సమయము కాదు-పాకిస్థాన్ హిందూస్థానుల మారంగాలు ఉండవలెను- అరెండును కలసి భారతస్వాతంత్ర్యముకొరకు పనిచేయవలెను.

జిన్నాగారికి కాంగ్రెసు కార్యక్రమంలో కాంగ్రెసు వాంఛితములో నమ్మకము లేనట్లున్నది-కాని నేను మాత్రము స్వాతంత్ర్యం యొక్క రూపమెట్టిదో వ్యక్తమగునట్లు చెప్పడానికి యింకా వీలులేదు- అట్టి భారతదేశానికి స్వాతంత్ర్యము రావలెనని అనుకొనుచున్నదని జిన్నాగారు ఒప్పుకొనవలెను- నాకు చాలా తొందరగా ఉన్నది-దేశస్వాతంత్ర్యానికి మతసఖ్యము ముఖ్యము-కాని స్వాతంత్ర్యం అన్ని అందరికిని కావలసినది-ఏకాకి యై నిలిచిపోయేవాడను కాను.

మౌలానాసాహెబు చెప్పినట్లు బ్రిటిషువారు ఇండియాను ఎవరికిని వారి ఇష్టమొచ్చినట్లు ముస్లింప్రజలకు ఒప్పజెప్పగల సామర్థ్యంతరము లేదు-భారత మహమ్మదీయులకుకూడ ఇండియా మాతృభూమి అయియున్నది-వారికి దుఃఖపూరితమైన ఆ చూపు తప్పింప అతడు ఇస్లాములో చేరెను-అంతమాత్రాన నాకు భారతీయుడు కాకుండ పోతాడా? భారతదేశము తన మాతృభూమి కాకుండ పోతుందా? అతని తండ్రియెవరో అతని తాతలెవరో అంత మారుతాడా? అతను వ్రాసిన లేఖకు తర్వాత రాసినదాని బదులుపలుకుటకు విచారము లేదని బాపూర్ని చెప్పవలెను కాని అతడు తాగుబోతని మాత్రము అనలేదు రము-నాయనమును తండ్రిగా నాకు జ్ఞాపకము వచ్చినది అతని మాటలలో ఆ పుటలు నిండియున్నట్లు అతనికి తెలిసినది

భారతీయులందరుగా నా మున్ముందు ప్రయత్నము మతభేదములతో సంబంధము లేనిదై యున్నాను-భారత స్వాతంత్ర్యము ప్రజలకు ప్రత్యక్షముగా సంబంధించవలెను. పత్రికలు స్వేచ్ఛగా పనిచేయవలెను నిజమైన భారత స్వాతంత్ర్యము వచ్చిన తరువాత మరల ప్రారంభించవలెను ప్రభుత్వ సేవలో ఉన్నవారు కాంగ్రెసు సభ్యులుగా నమోదుకావలెనని ప్రభుత్వానికి వ్రాయవలెను-రాజీనామా పెట్టనక్కరలేదు. "ఉపాధ్యాయులు విద్యార్థులు రాజకీయాలకు దూరముగా ఉండవలెను."

విశాఖపట్టణవిద్యాసంఘమువారు ఎన్నికలు జరిగెను-రాజా పద్మనాభరావు గారు అధ్యక్షులు, సింహాచలం టరామారెడ్డి డిప్యూటీ ధరరావుగారు ఉపాధ్యక్షులు, వి-కె నాయుడు, కోశాధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి-

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 ౦/౦ డిబెంచరు బాండ్లు కొనువారికి సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేక స్కీము.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3౦/౦ డిబెంచరు బాండ్లు ప్రకటింపబడిన రేటుప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తు చేయువారు తాముకొనదలచిన మొత్తములో (పదిశాతము) ముందుగా చెల్లింపవలయును. రు. 100 కు తక్కువకాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్ల మొత్తము [illegible] చెల్లింపవలయును. [illegible] దరఖాస్తుచేసిన తేదినుండి రెండు సంవత్సరములలోగా [illegible] చెల్లింపవలయును.

(4) బాండు విలువపూర్తి చేయునట్టి [illegible] బ్యాంకువారు నూటికి 3 1/2 వంతున వడ్డియిచ్చెదరు.

(5) పూర్తి మొత్తము చెల్లించిన తరువాత బాండ్లు యివ్వబడును.

(6) బాండు మొత్తము పూర్తిగా చెల్లించినయెడల [illegible] 3 1/2 వడ్డీ [illegible] చెల్లింపబడును.

(7) బాండుయొక్క పూర్తి మొత్తమును చెల్లించనియెడల [illegible] బ్యాంకు వారు దానిని మార్కెటురేటు ప్రకారము [illegible] చెల్లింపబడినదానిపై మనుపట్టుకొని మిగతది [illegible].

హైదరాబాదు-దక్కన్ }   మేనేజరు.

[illegible] }   కె. [illegible]

వరంగల్ కొరికలు

(ఓ-వి-)   [illegible]

వరంగల్ అదవు ఫ్యాక్టరీకి చెందిన 300 కూలి వారలకు [illegible] హెచ్చు అయినది-రోజు అంత [illegible] జరిగినది. లోగా వారు [illegible] ఆనేక [illegible] పనులు చేయవలసివచ్చెను-అనేక సామాన్యులు [illegible]-అవి అన్నీ త్రోసివేసి- యిదివరకే [illegible].

అనుదము క్రెసెన్ వారికి

లోగా రేట్లు	హెచ్చు రేట్లు
పులికి ౩-౬-౦	పులికి ౪-౧-౬-౦

అనుదాలు విక్రేతవారికి

పులికి ౧-౪-౦	పులికి ౧-౯-౦

కట్టెలకొట్టువారికి

మన్నుకి ౧-౪-౦	౧-౮-౦

మా [illegible] సెక్రటరి వనం వెంకటయ్య గారి- రాయబారంవల్లా రేట్లు జరిగినవి-ప్రతి ఆదివారం శెలవు యిచ్చిరి.

వరంగల్ మార్కెటు

అమాలీలు ఇక్కడ ఆడతూలివారలు, [illegible] మునుమూడు [illegible] యిన్నారు-వారు ఒకయి సంఘములో చేరినారు- ప్రస్తుత యుద్ధమువల్ల తినబడుపదార్థములు అపరిమితముగా ధరలు పెరిగి నందున ౧౦౦౦మంది సమావేశమై [illegible] కుదారుగారికి దరఖాస్తు యివ్వగా [illegible] గారువచ్చి కమిటీ చేసి. ముందుపుట్టికి [illegible] రేటు అమాలి,దడువయి. అది మాలివాండ్లకు [illegible] ఒయి రంగా రేటు యిచ్చేదివుండెను- అత్తిదా రకు ౦-౧-౪-౦ [illegible] ఆదివిచారించి అత్తి దారు ౧-౪-౦ నుండి ౦-౪-౦ తీసి ముందు అత్తి దారు ౧-౦-తీసుకొన [illegible] ౦-౪-౦ దడువయి అమాలీ, మాలీవారలకు హెచ్చుచేసిరి.

౨. అమాలి-మాలివారిలో సాహుకార్లపుల్లాటి పెద్దపనులు (అనగా) యిండ్లలో చేయుటకు [illegible] యుండిరి-

౩. సర్కారువారు యిచ్చేరేటు కాంటవెట్టి వరకే-కాని కాంటవెట్టిన తరువాత బస్తాలు గొట్ల లోపోయుటకు ఆలాయిదా రేట్లు తీసుకొనవలయునని చెప్పిరి-

౪ యిప్పుడు యిచ్చేరేట్లు మార్కెటులోకి ధాన్యము వస్తెగా తెచ్చినవారలే యిస్తాయున్నారు అందువల్ల సాహుకార్లకు దడువయిలు అమాలి మాలివారలు ప్రతిఫలము లేకుండ పనిచేయ కూడదని వరంగల్ పర్కర్సు అసోసియేషన్ వారు హెచ్చరించుచున్నారు.

ముగ్గములపన్ను ఖమ్మం

(స్వ-)   ౩-౮-౪౨-

ఖమ్మం మెట్టుజిల్లా జాగీరుదారుగారి తమ జాగీరు సాలీ అనుండి ముగ్గములపన్ను వసూలుచేయుచున్నారు- ఈవిషయమై చాలాసారులు బీద సాలీలు ప్రభువారలు పత్రికాముఖమునను పైఅధికారులకు తెలుపుకొనియున్నారు-కాని ప్రయోజనమేమియు కనుపించలేదు- ఇప్పుడుసుదరులో పసంబంధముగ ఒకటి ఘటిల్లినది. ౫-౭-౪౨ పన్ను వసూలుచేయుటకై గావరికొక యొక్క [illegible] అతడు "పన్ను యిచ్చినవసరము లేదనియూ యిదివరకే నిజాం ప్రభువుగారి ఫర్మానులలో మగ్గముపన్ను యివ్వ నవసరము లేదనికలదనియూ అట్టిఫర్మాను [illegible] అన్యాయముగా వసూలుచేయుట న్యాయము కాదనియూ" చెప్పినట్టు అంతవారు [illegible] దర్వాజాను పూడగొట్టుటకు [జప్తు చేయుటకు] చూచిరట కాని సాలీలుసుమారు [illegible] మంది చేరి వారిని త్రోసివేసిరట-

అంతట సాలీలందరును [illegible] జాగీరు తహశీలుదారు వారివద్దకేగి జరిగిన వృత్తాంతము నంతయూ మొరపెట్టుకొనిరట. వారు [illegible] గారి ఫర్మాను [illegible] మాటనిజమే కాని ఆదిజాగీరు ప్రజలకువర్తించదనియూ తప్పక కట్టవలసినదనియూ చెప్పిరట- సాలీలు మాకు [illegible] ప్రభుత్వము వారినుండి ఆజ్ఞ తెప్పించియిచ్చినగాని యియ్యము మన వి చేసినమీదట తహశీలుదారుగారు అందినగుల గడువునొసంగుచూ, ఈకాలములోగా అట్టి ఆజ్ఞను తెప్పించి చూపుడని సెలవిచ్చిరట- అంత సాలీవాండ్రు యిండ్లకు వెళ్ళి బాగుగా విచారించుకొని పైఅధికారులకు టెలిగ్రాములు మహజరులను విజ్ఞప్తులనూ పంపి విన్నవించిరట- పైఅధికారులనుండియూ జాగీరు ప్రభుత్వము వారికి జవాబులు వచ్చినట్లు తెలియుచున్నది- ఏమి జరుగునో తెలియదు అట్టిపన్ను ఖమ్మంజాగీరునందు మాత్రమే కలదనియూ [illegible] యింకెక్కడను జాగీరులందు లేదనియూ [illegible] జాగీరుసాలీవారు మొరపెట్టుచున్నారు- మగ్గముప్రారంభించుటకై సంవత్సరమున ౧-౮-౦ చెల్లించుచూ విజ్ఞప్తి పెట్టుకొనవలెనట-ఆగొయ్యి పూడ్చవలసివచ్చినచో ౧-౮-౦ చెల్లించి తెలియజేసుకొనవలెనట-ఆమగ్గము మరియొక ఇంటిలోనికి మార్చుకొన్నచో యింకొక్కసారి పూడ్చుటకు రూ ౧-౮-౦లు చెల్లించుకొని విన్నవించుకొనవలెనట-ఇదిగాక ప్రతిసంవత్సరము మూడురూపాయలపన్ను చెల్లించుకొనవలెనట-

వైశ్యహాస్టల్ ఖమ్మం

ఖమ్మం మెట్టులోనున్న అరవపల్లివారి సత్రమును వైశ్యహాస్టలుగా నుపయోగించుటకును నియమిత విద్యార్థులకు నిత్యభోజన సౌకర్యము కలిగించుటకును శ్రీయుత అరవపల్లి రామకృష్ణగారు ఏర్పాట్లు చేయుచున్నట్లు గోలకొండపత్రికా విశేషములు పత్రికలవార్త మిక్కిలి సంతోషదాయకమైనది- అరవపల్లివారి సత్రము వరకే [illegible] పెరగవలెనని యాశించుచున్నాను- ప్రసిద్ధిచెందినవారి వంశకీర్తిని కలుగజేయు [illegible]- విద్యా, ధనసంపదలతో తులతూగుచున్న [illegible] యుపయోగించిన వైశ్యసోదరులకు వీరు మార్గదర్శకులయ్యెదరు- స్వజనోపయోగము [illegible] ధర్మకార్యములు [illegible] యిలాంటి [illegible]

ప్రదానధర్మములకంటె ఎక్కువగా ఇహపరసౌఖ్యములనొసంగునట్టి ధర్మశాస్త్రములుబోధించుచున్నవి గావున శ్రీరామకృష్ణగారి ప్రయత్నము నకెల్లరను ప్రతిమాలము గావర్తించవలెనని యీ సదుద్దేశము శీఘ్రముగ నెరవేర్పగలరని [illegible] రుచున్నాను-వారి [illegible] స్వంతకాయ గాయిట్టి కార్యమును నిర్వహించవలసినదిగ నాక మనవి చేయుచున్నాను- ఈసమయమున వైశ్యవిద్యార్థిసంఘము [illegible] హాస్టలు [illegible] చేయుచున్నాను.

ఇట్లు

బచ్చు వెంకటేశ్వరగుప్త, హైకోర్టువకీలు

సదాశివపేట.

సింగపట్నం ప్రజల కృతజ్ఞత

ఈగ్రామం కొల్లాపురమునకు 7 మైళ్లదూరములో పెద్దతటాకంతో కూడియున్నది-మా దురదృష్టముచే కలరావ్యాధిచే బాధపడుచున్న కొందరు పక్కరులు ఈ గ్రామమునకు [illegible] వచ్చి చనిపోయిరి-మరుచటిదినమే కలరా గ్రామమంతవ్యాపించి పదిమందికి వాంతి భేదులు ప్రారంభమాయెను-మంచుమాకు [illegible] మాధప్రజలమగుట చే [illegible] శ్రీసంస్థానాధీశులకు తెలుపుకొనగా దయామయులగు శ్రీశ్రీరాణీ రత్నమాంబఅమ్మయ్యగారు మామొరఆలకించి మమ్ము బ్రతికించుకొనుటకు తమ స్వంత డాక్టరగు శ్రీయుతలక్ష్మణాచారిగారిని మాగ్రామంవచ్చి తగుమైన చికిత్స చేయుటకు ఉత్తరువుచేసిరి- డాక్టరుగారు మాగ్రామమునకువచ్చి బీద,సాద, మా మాం [illegible] గ్రామజనులందరికి టీకాలువేసి వ్యాధికిగిలి బాధపడుచున్నవారికి మందులునిచ్చు చు వారములోజులు మాగ్రామములో [illegible] చేసి మమ్ముల బ్రతికించిరి మాకృతజ్ఞతకు పాత్రులైరి.

మాగ్రామములో వ్యాపించిన కలరావ్యాధిని రూపుమాపుటకై శ్రీమహారాణీగారు యింక్షనుల ముందులకు ౩౦౦రూపాయలు వ్యయపరచుటయే కాక మంత్రతంత్రములకుకూడ తగినంతఖర్చు చేసి మమ్ముల బ్రతికించుకొని పుణ్యముకట్టుకున్నారు.

గొబ్బిపాట

౧- రెడ్డొచ్చె రెడ్డొచ్చె- రెడ్డొచ్చెనమ్మ వీరభద్రారెడ్డి- విచ్చేసెనమ్మ

౨- పొద్దున్న రూరెడ్డి- పొరబూనిపించు విలువెల్లనడిపిరి- వీరువల్లించు ॥ రే.

౩- సందుగొందులలోన- చాప (ర్పు) బోయించు- చాకట్టపసుపు కుంకాల బూయించు ॥ రే.

౪- రంగవల్లులనూరు- రాణింపజేయు తోరణాపంక్తులా- తొంగి (ఓ)చ జేయు ॥ రే.

౫.....................వారా.......................

....తోరా.......................

౬- కుండధిత్తిరాం- కొలిపింపజేయు ॥ రే.

....

౧౦- దివ్వెల్లి జరిగించు- దివ్యమార్గాలా మాచెల్లి పాలించు- మంచిమార్గాలా ॥ రే.

౧౧- యెండల (వు)పండిట్లు- వేయించుకాడు పాంసుగామానికి [ర్ను]ట్లుకోయించు తాడు ॥ రెడ్డి

౧౨. వే(ణ)య్యారు సెలకూ- జెల్లజేయించు

౧౩- ఊరుబావులలోన- ఊప్పునున్నా సెదజల్లుసేటేట- నిండుపున్నా ॥ రే-

(ఈపాట అసంపూర్తముగానున్నది- పూర్తిపాట యెవరికైనా తెలిసియుండిన వ్రాసిపంపగలరు-

గో-వ-)

రాజ్ వెల్లుగారు గాంధీగారికి విజ్ఞప్తి చేయుదురా?

గాంధీమహాత్మునికి రాజా వెల్లు గారు విజ్ఞాపన చేయుదురని రేడియో వ్యాఖ్యాతలు తెలుపుచున్న విషయమును వైటుహాల్ ప్రముఖులు కాదనుచున్నారు. అధ్యక్షునియెడల అటువంటిచర్య ఇప్పటికైనను తీసుకోవచ్చునని ఇచ్చట భావించబడుచున్నది.

భారతీయసమస్యనుగురించిన సంగతులన్ని సమగ్రముగా తెలిసినవారు శాసనోల్లంఘనోద్యమము ప్రారంభమయిపోతే ఏమిజరుగబోవునో విషయమునుగూర్చి ఏమియు చెప్పకున్నారు.

మొత్తముమీద అందరును మహాత్మా గాంధీ యభిప్రాయాన్ని గుర్తించకుండా కొందరపడు చున్నాడని సంయుక్త రాజ్యవిధానమును బాలావేగిరముగా ప్రవర్తించుచుండెనని యు భావించుచున్నారు.

బ్రిటిష్‌వారి కాంగ్రెస్ ధిక్కరించుటతో ఏర్పడగల పరిణామములను ఉపయోగించుకొనుటకు సిద్ధముగా జపాను సేనలు ఇండియా ద్వారమువద్ద నిలబడి ఉండగా టోకియోవారు ఈపరిస్థితినితమ లాభానికివిని యోగించుకో వలెనని చూచుచున్నట్లు ఇచ్చటికి అందుచున్న వార్తలవల్లతెలియుచున్నది ఇండియాలో రాజకీయద్వేషాగ్నిని రగుల్కొల్పుటకు జపాన్‌వారు అన్నివిధముల ప్రయత్నించుచున్నారు.

చైనా ప్రజలకు గాంధిగారి సందేశము

ఆగష్టు ౭ తారీకున గాంధిగారు చైనాప్రజల కీవిధముగ (బొంబాయి నుండి) సందేశమిచ్చినారు.

"చైనీయ సోదరసోదరీయులారా

ఈసంగ్రామము భారతదేశవిముక్తికెంత సంబంధముకలిగియున్నదో చైనాసంరక్షణవిషయమునకూడ అంతసంబంధముకలిగియున్నది. ఈవిషయమును తామెల్లరును గ్రహింతురుగాక! నేటి భారతదేశమోక్షములోనే భారతదేశము, చైనాకుగానిరష్యకుగాని గ్రేటుబ్రిటను అమెరికాలకుగాని చేయూతనీయగలశక్తి సన్నిహితమైయున్నది"

సప్రూ జయకర్ గారల విజ్ఞప్తులు

సర్ తేజ్ బహాదర్ సప్రూగారు, యం. ఆర్ జయకర్ గారును కాంగ్రెసు, ముస్లింలీగు, హిందూ మహాసభముల్ని గుపక్షము నాలయకులకందరికిని విజ్ఞప్తులనుపంపినారు. వాటిలో సర్వపక్షసమావేశమొకదానిని కావించవలెనని విన్నవించినారు అవిధముగా అట్టిసమావేశముకూడజాలనిచో సప్రూ-జయకర్ గారలు రాజాజీగారును, సాయి గారి కార్యసమితిసభ్యులను అట్టిసమావేశమును కావించు బాధ్యతవహించవలెనని సూచించుచున్నారు. ఈలోగా సప్రూ గారు గాంధిమహాత్ముని సత్యాగ్రహప్రమాటను వదలివేయవలెననియు, కనీసము అనూచితమైనసమావేశము జరిగితద్విషప్రయోజనము నెరవేరునంతవరకైనను వేచియుండుటకును గాంధిమహాత్ముని ప్రత్యేకముగా వేడినారు.

సంస్థాన ప్రజాసేవకులకు మహాత్ముని ఉపన్యాసము

బొంబయిలో జాతైకతరేనివకాంగ్రెసు కార్యసమితిసమావేశ సమాప్తికాగానే గాంధిమహాత్ముడుఆఖిల భారతసంస్థాన ప్రజామహాసభమెంబర్లు-స్థాయిసంఘసభ్యులను, భారతదేశమంతటి నుండియువచ్చిన ప్రజామండలుల అధ్యక్షులను కూడియున్న సభలో ఉపన్యసించిరి. వారులోనివిముఖముల సేవాసభ్యుల డిగినప్రశ్నలకు సమాధానములొసగుచు రాబోవు శాసనోల్లంఘనమనందు సంస్థానసేవకుల కర్తవ్యమునుగురించి విశదముగ చెప్పిరి పండిత నెహ్రూగారును డాక్టర్ పట్టాభి గారును సభలో నుండిరి.

సింధులో ౨౮౦౦ గోధుమబస్తాలను గుంజుకొనుట

సింధుప్రాంతములో హైదరాబాదుజిల్లా సంప్రదాయగోధుమలను అమ్మకుండా ఎక్కువధరలకు అమ్ముటకొరకు దాచియుంచుకొనుచుండగా కొందరు వర్తకులనుండి అధికారులు తీసుకొని చిల్లరగాకు అమ్ముచున్నారు.

ఒరిస్సా పూర్వప్రధానికి జైదుశిక్ష

ఒరిస్సాపూర్వప్రధానియగు శ్రీబిశ్వనాథ దాసుగారికి రసూల్‌కొండ సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటుగారు భారతదేశరక్షణ నియమాననుసరించి చిలుకాలో ఇచ్చినఉపన్యాసము ఆక్షేపణీయముగానున్నదనుకారణము చెప్పి నెలలు సాధారణ కారాగారవాసశిక్షను అగష్టులోవిధించినారు.

అమ్మవారిపండుగ

ఈసంవత్సరముకూడ సికింద్రాబాదులో యీ పండుగసాత్వికార్యక్రమములతో నేరవేర్చబడినది-గోలకొండపత్రికలో "అమ్మవారి పండుగ" యనుశీర్షికక్రింద వ్రాయబడినవిషయములు పత్యేకముగా జరిగినవి. కాని, పండుగయొక్క విజయమునెల్ల మానవసేవాసమితికే చెందినదనుటమాత్రము సత్యదూరము గాకపోదు.

ఈకార్యముకనవైతన్య్నింపబడిన సికింద్రాబాదు హైదరాబాదుసంస్థలుమున్నదిబాల్గొనిన స్వచ్ఛంద సైనికుల సంఖ్య దాదాపు ౩౦౦. ఇందరు మహనీయులతో ద్వాదశ కేసన్న సమితి యీమహాకార్యము నిర్వహింపజాలడిది కాదనుటలో నతిశయోక్తి లేదు. ఈస్వచ్ఛందభటులకు నాయకుడైన శ్రీయుత పి. ఆర్. సత్యనారాయణగారు, శ్రీయాంజనేయ యువజనసంఘ కార్యదర్శి, ఉపనాయకులగు శ్రీయుత వేణుగోపాలు (హిందూసేవాసంఘ కార్యదర్శి) నారాయణస్వామి నాయుడు, మండలశంకరయ్య (ఆర్యసమాజ పానశాల) లోనుఅశంకర్. బి. ఆర్. లక్ష్మయ్య [స్నేహితసంఘం] ఆలుగడ్డల బాబయ్య రావోలువ్విల్ [వైదిక సంఘం] బిదర్ బాబయ్య భయంకరాచారి పి. బి. రామచందర్ బన్సిలాల్ [యువజనోన్నతిసంఘం] గార్ల తమతమదళముల తో అఖండసేవ గావించిరి. ఆదివారమురాత్రి పండుగలో అమ్మకొనుటకు తినుబండారముల సిద్ధపఱిచిపోవలెనని పరమానందప్రీతియగుచుండ హిందూసేవాసంఘనాయకుడగు శ్రీయుత వేణుగోపాలు గారు తమభటులతో కల్పకసత్రమునందు యీస్వచ్ఛందసేవకుల కుతదితరసహాయులకు నేర్పరుపబడిన భోజనాలయందుభుజించివచ్చును ఆముంటలగాంచి పురరక్షకభటులు నమ్ముటనుయొకే తమదళముతో వాయిగ్నిని చల్లార్చి తమసంఘముయొక్క పేరును సార్థకపఱచిరి. ఇంకటీత్యాగధనులైన మహనీయులపాదముచేతనే మానవసేవాసమితి తనకీర్తిప్రతిష్ఠలను ...

[illegible] బుక్ నియమిత్తుల సికింద్రాబాదు వత్సరములు సైనమార్యాదాపతాయలు [illegible] తిరుమలస్వామి సభ్యులు దుకాణములు రాత్రింబగళ్ళు ... ఆ ముద్దరాజుగారు, శ్రీయుత ఓబయ్య, శ్రీ వెల్లజర దీశ్వరయ్య, వారిసోదరులు శ్రీకుమారస్వామి, వీరభద్రప్ప, సిద్ధంశెట్టి హనుమంతరావు, ఆంజయ్య, రంగపాండు జె. బాలరాజయ్య శ్యామరావు వాసుదేవ మొదల్యారు, మాణిక్యరావు, పాండురంగశర్మ, సుబ్రహ్మణ్యశర్మ, బంధకం వెంకటనారాయణ జే. నరసింహారావు గార్లెంతయు వందనీయులు. శ్రీయుత రాజరత్నం మొదల్యారు గారు ... సంస్థానీయ హైదరాబాదు కృష్ణయ్య ... శ్రీయుతులు యస్. రామస్వామిగారికిని ... బి. యస్. వెంకట్రావు గార్లకెంతేని కృతజ్ఞులము. ఈసందర్భమున శ్రీయుత భయంకరరక్షుసాధారావుగార్లొసగినసేవ ... ఆదికేశవోదనే యీమహాకార్య నిర్వహణంబున కసాయపడినసర్వులకు ... భోజనాదిసదుపాయములను ... శ్రీ ముత్యాలవారికి స్థానిక పోలీసు అవసరములేకుండనే శాంతిభద్రతలు గాపాడిన స్వచ్ఛందసైనికులకు వారువీరన కెల యీ ఘనకార్యనిర్వహణంబునకు దోడ్పడిన సికింద్రాబాదు హైదరాబాదు సంఘములకెల్ల నాకృతజ్ఞతాపూర్వక ... ప్రణామములర్పించుకొనుచున్నాను. ఇచ్చిన ...

వే. దత్తాత్రేయశర్మ
గౌ. కార్యదర్శి-స్వర్ణస్వామి-మానవసేవాసమితి
సికింద్రాబాదు ౬-౮-౩౯

సాత్విక పూజా ప్రచారము

దక్షిణహైదరాబాదు శ్రీరక్షా ప్రచారకమండలి ద్వారా ... నుండి ... ప్రచారము ప్రారంభమాయెను. లాల్‌బజారు మరియు సికింద్రాబాదు నగరములో నివిధములైనలో నగరకీర్తనలు ... ఉపన్యాసములు, హరికథలు మ్యాజికులాంతర్ ప్రదర్శనములు, మద్యపాన నిషేధచిత్రప్రదర్శనముల ద్వారా ప్రచారము జరిగెను ... సికింద్రాబాదు నగరములో ... ఈసంవత్సరము ... మానవసేవా ... అద్భుతసమాజము ... ఫలమునుపొందెను.

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర శ్రావణ శు॥ ౧ గురువారము

నిమ్న జాతుల కోరికలు

హైదరాబాదు రాష్ట్రమందు హరిజనులు ౨౦ లక్షలవరకున్నారు. వారిలో ఇంచుమించు ౪౦ శాఖలున్నవి. ఇంతవరకు వారి అభివృద్ధికై వివిధసంఘాలు వివిధనామములతో పనిచేయుచుండెను. ఆది హిందూసోషల్ సర్వీసులీగు ఇంచుమించు పుట్ట మొదటిది. దానికి హిందువులందరు తోడ్పడిరి. దాని భవనానికిగాను ౫౦,౦౦౦ రూ॥ పైగా చందాలిచ్చి కట్టించిరి. కాని ఆభవనము ఇపుడెవరిదో సంఘముదో, హరిజనులదో, లేక ఎవరిసొంతము క్రిందికి పోయినదో ఏదిన్నీ తెలియవచ్చుటలేదు. హరిజనులకు దానిపై శ్రద్ధ ఏమిన్నీ కానవచ్చుటలేదు. కానవచ్చినచో దానిని ఉపయోగించుకొనెడివారు. ఎంతవరకు దానిని వారు తమ సంఘాభివృద్ధికై సంపూర్ణముగా వినియోగించరో అంతవరకు వారిటువంటి ఘనకార్యము చేయజాలనివారని హరిజనులేకాక ఇతరులందరును భావించగలరు.

ఆదిహిందూ సో.స. లీగునుండి పేరొందరిలో మాలమాదిగ విభేదాలు బాగా వ్యక్తమయ్యెను. అందుపై మాదిగలు అరుంధతీయసంఘమను పేర ప్రత్యేకసంఘముగా ఏర్పడినది ఈరాష్ట్రహరిజన చరిత్రలో నిజకముఖ్యఘట్టమైయుండగలదు. కాని దానిని నడిపించు హరిజనులలో చాలమందికి ఎక్కువ పని తక్కువయగుటచేత అదిప్పుడున్నదో లేదో తెలియవచ్చుటలేదు. ఎంతవరకు హరిజనులలో మాలవారు మాదిగవారిని తక్కువగాచూతురో ఎంతవరకు మాదిగవారు డక్కలివారిని తక్కువగా జూచుచుందురో ఎంతవరకు ౪౦ శాఖోపశాఖలలో సమానత ఏర్పడదో అంతవరకు హరిజనులకు ఇతరహిందువులనుతిట్టిపోయుటకు అధికారము ఏర్పడజాలదు. తమలోనే ఎచ్చుతచ్చులు తమలోనే ఒకవిధమగు అంటుముట్టుదోషాలపరిగణన, తమలోనే పంక్తిభోజనములందుకూడా ఎచ్చుతచ్చులు, ఇట్టివెన్నో యుంచుకొని ఇతర హిందువులను చీటికిమాటికి దూషించుటవలన తమలో పాలుపరిష్కారము కాజాలవు. ఇంటగెలిచి రచ్చగెలువవలెను.

అరుంధతీయసంఘము వెనువెంట అంబేడ్కర్ యువజనసంఘ మేర్పడెను. దానితో హరిజనులలో కొంత చైతన్యమేర్పడెననుట నిశ్చయం. అయితే ఆ చైతన్యము ఆత్మవినాశకరమైనట్టి చైతన్యముగానుండెను. హిందువులను మంచి మంచిపరిభాష్లిన పదాలతోతిట్టుట, మేము హిందువులము కాము అనుట, అయితే మీమెవ్వరమో మాకే తెలియదనుట, మేము మతాంతరుల మగుదుమని బెదరించుట, పత్రికలలోను కరపత్రాల ద్వారాను పరస్పరము శక్తికొలది దూషించుకొనుట, సభలుచేస్తే అల్లరులు అందులో నేసాగించుట, ఇట్టివెన్నో జరిగెను. తుదకు మతాంతరములోనికి చాలామంది ప్రవేశించుటమాత్రము ఒక గట్టిఫలితము కలెను. హిందూమతమును వదలుదుమని హరిజనులంటే సనాతనులు మాత్రము ఒక్కక్షణముకూడా భయపడరు. దయచేయండిఅని వారికి వీడ్కోలు ఇచ్చివంపుదురు. ఇకసంస్కారులా వారున్నా ఇకముందుభయపడరు. వారికి ఒకక్రమతక్కువౌతుంది. పైగా రాజకీయసమస్యలుకూడ సులభంగా పరిష్కారమౌతవి. ... కోట్ల ముసల్మానులు ఒకకోటికైస్తవులు అరకోటి సిక్కులు హిందువులనుండియే యేర్పడినారు. హిందూమతము నశించలేదు. నాలుగైదు కోట్లహరిజనులు ముసల్మానుకైస్తవ సిక్కులుగాఅయిపోతేకూడా హిందూమతమునశించదు. ఒకలక్ష పార్సీవారునశించిననాడు ౨౦ కోట్లమిగిలిన హిందువులు నశింతురేమో ఆలోచించుకోవచ్చును. కావున అంబేడ్కర్ సంఘోద్యమము తప్పుదారిలోపడియున్నది. దాన్ని అంబేడ్కరుగారే గమనించినారు. "నేను సెలవిచ్చేవరకు మతపరివర్తనంకూడదు" అని వారుఇటీవలనే చెప్పినారు.

ఇదియిట్లుండ ఇప్పుడు "హైద్రాబాదు సంస్థాన షెడ్యూలు కులాలసంఘము" ఏర్పాటైనది. షెడ్యూలుకులాలుఅంటే ఏమిఅర్థము వ్రాయవలెనో వారే నిర్ణయించుకోవలెను. పల్లెలలోపోయి తమవారితో మనకు షెడ్యూలుకులాలసంఘము ఏర్పాటైందిఅనిఅంటే వారేమిఅర్థం చేసుకోగలుగుతారు- హిందూసంబంధమగు ఆదిహిందూ పేరు సరిపోలేదేమో? నిమ్నజాతులుఅంటే అర్థము బాగా లేదేమో? షెడ్యూలుకులాలుఅంటేసరిపోతుందిఅని అనుకొన్నారేమో? పేరెట్లైతేనేమి? పనియేముఖ్యము.

ఈకొత్త షెడ్యూలుసంఘము ఏర్పాటుచేసుకొన్న పరిస్థితి తృప్తికరముగాలేదు. వారు రాజకీయదృష్టితో కోరికలనుకోరుచున్నారు. రాజకీయదృష్టితో ఆర్థిక సాంఘిక మతసమస్యలుపరిష్కారము కానేరవు. బ్రిటిషిండియాలో అంబేడ్కరుగారేల అంతఆందోళనముచేసియేమి సంపాదించిరి. వ్యక్తిగతముగా వైస్రాయి మంత్రివర్గములో ఒకపదవి సంపాదించుకొనిరి! అంతే! కాని అంటరానితనముపోయిందా? సంఘము ఆర్థికంగా బాగుపడిందా? విద్యావ్యాపకం అయిందా! ఈరాష్ట్రములో షెడ్యూలుకులాలు ౨౦లక్షలవరకున్నారు. ౧౫ లక్షలముసల్మానులకు నూటికి ౫౦ స్థానాలు అన్నిసంస్థలలోలభిస్తే ౨౦ లక్షల షెడ్యూలుజాతులకు ఎన్నిస్థానాలులభించవలెనో లెక్కలువేయండి. అయితే ముసల్మానులకు "చారిత్రిక ప్రాముఖ్యత" ఉన్నదంటారేమో? చారిత్రిక ప్రాముఖ్యతలేనిసంఘమేది? రెడ్లచరిత్రచూడండి. వారే రాష్ట్రకూటులు. రాష్ట్రకూటుల సామ్రాజ్యము జగత్ప్రసిద్ధి. తర్వాత రెడ్లే కాకతీయ సామ్రాజ్యమును స్థాపించిరి. అటుతర్వాత కొండవీటిసామ్రాజ్యం స్థాపించిరి. విజయనగరచక్రవర్తులతో వియ్యమందిరి. అదిచారిత్రిక ప్రాముఖ్యత కాదా! ఇప్పుడు రెడ్డిజాతి కేమిలభించినది? కమ్మవెలమలకు చారిత్రిక ప్రాముఖ్యత లేదా? రాచకొండ దేవరకొండబొబ్బిలి రాజ్యాలు వెలమలవేకదా! కమ్మలుకూడా కాకతీయులమంత్రులైయుండిరి. వారుబ్రిటిషిండియాలో రాజ్యాలేలిరి. వారిప్పుడే స్థానం సంపాదించినారు. గోలకొండవ్యాపారులకు చారిత్రిక ప్రాముఖ్యతలేదా? పూర్వము వివిధరాజ్యాల చక్రాలను త్రిప్పిన మంత్రులువీరుకాక మరెవ్వరు? ఇప్పుడు వారిగతియేమి? కావున చారిత్రిక ప్రాముఖ్యత ఒక ప్రబలకారణంకాదు. ఇప్పటి గతిచూచుకోవలెను. హరిజనులు అల్పసంఖ్యాకవర్గంలో సంఖ్యనుబట్టి ప్రాముఖ్యతవహించినారు. వారికి శాసనసభలలో, లోకల్ బోర్డులలో, పంచాయతీలలో ఎంతప్రాధాన్యమిచ్చినను వద్దనము.

షెడ్యూలుసంఘమువారు రాజకీయముగాకాక ఆర్థికముగా నైతికముగా తమసంఘమునుసంస్కరించుటకై మంచి పరిశ్రమచేయవలసియుండును. సంఘము ఈవిధముగావృద్ధికివచ్చిన రాజకీయ స్వత్వములు అవంతకవేవచ్చితీరును. సంఘములోబలములేనిది ఏమిఅడిగినను అవన్నీ గొంతెమ్మకోరికలుగా నుండును.

ఈరాష్ట్రములో ఆర్థికముగా షెడ్యూలుకులాలు చాలాఅవస్థపడుచున్నవనిమేము పలుమారుచెప్పినాము. నూటికి ౭౦౦ రూపాయీలకు పైగావడ్డీపై చాలామంది అప్పులు తీసుకొంటున్న సంగతిని షెడ్యూలుసంఘముగమనించినదా. గమనించితే మొదలు దానినిరోధించేదానికి ఒక సహకారసంఘమును స్థాపించి దానిద్వారా తమకులాలవారికి సహాయపడి వారిని ఈ భయంకరమైన అప్పులనుండి రక్షింతురుగాక. వారు మొదట సికింద్రాబాదు హైద్రాబాదు నగరాలలోని తమకులాల ఆర్థికపరిస్థితులను వారిఅప్పులకు వడ్డీయెంత యిచ్చుకొనుచున్నారో వడ్డీని వసూలుచేయువారు ఎట్లుభీభత్సముచేసి దినవడ్డీని వసూలు చేసుకొనుచున్నారో ఇదంతా ఒకకమిటీద్వారా విచారింపజేసి అందుపై దానికి తగిన నిరోధకోపాయములను ఏర్పాటు చేయుదురుగాక. షెడ్యూలు కులాలవిద్య ఎట్టిస్థితిలో ఉన్నది. సోషల్ సర్వీసు లీగువారు స్థాపించిన బళ్లైపోయెను. అవెందుకుమాయమయ్యెను? హైద్రాబాదు ప్రభుత్వమువారు ఏటేట 3 లక్షల రూపాయిలను వీరివిద్యకై ప్రత్యేకించుటకై వాగ్దత్తము చేసిరి. అప్రకారము జరుగుచున్నదా? ఇవన్నియు సంఘనాయకులు విచారించుకొందురుగాక. షెడ్యూలు కులాలకు ప్రయోజనవిద్య రాత్రి పాఠశాలలే ఎక్కువ అవసరము. నూటికి ౯౫మంది కార్మికులైయున్నారు. వీరికి పగటిబళ్లు పనికిరావు. కార్మికులగుటచేవీరికి తగిన సౌకర్యాలున్నవా లేవాఅనివిచారించుకొనుటకూడా ఈసంఘనాయకులముఖ్యమగుపని.

షెడ్యూలుకులాలలో చాలా దురాచారాలున్నవి. చచ్చినగొడ్లనుతిందురు. శరీరపరిశుభ్రతలేదు. జాడ్యాలకు తొందరగా గురియగుచున్నారు. మురళీలు బసవీలు అను ఆచారము ఎక్కువగా ఉన్నది, ఇట్టివెన్నియో సంస్కరించవలసినవి కలవు. షెడ్యూలు సంఘనాయకులు విరివిగా తమ సంఘశాఖలను స్థాపించవలెను. వెట్టిని మాన్పించుటకై ముఖ్యముగా ప్రయత్నించవలెను: మద్యపానదురభ్యాసమువల్ల ఈసంఘము చాలా హీనదశకు వచ్చుచున్నది. దీనిని మాన్పించేప్రచారము విరివిగా చేయవలెను. నగరాలలో కాగితాలపై ప్రచారముపనికిరాదు వీరు నిరంతరము పల్లెలలో ప్రచారము చేయవలెను. చేయవలెనంటే ఎంతో పనియున్నది. అదియేవీరికి లాభకారి. లేకున్న ఉత్తతీర్మానాలతో సంఘమువృద్ధికి రానేరదు.

అ.భా. కాంగ్రెసు పరిషత్తు సమావేశము

పండిత నెహ్రూగారి తీర్మానపు ప్రతిపాదనము

ఆగస్టు ౭వ తేదీన బొంబాయిలో అఖిలభారత కాంగ్రెసు పరిషత్తులో కాంగ్రెసు కార్యనిర్వాహకసమితి తీర్మానమును ఉపపాదించుచు నెహ్రూగారిట్లు చెప్పిరి:-

ఈతీర్మానము జాతీయస్వాతంత్ర్యమును సాధించుటకు ఉద్దేశింపబడినది. కాంగ్రెసుతరంగ సంకుచితమగు ... మనము బోవుచున్నది- స్వతంత్రభారతదేశముతోనైనను బైటపడవలెను- లేదా అధఃపతితము కావలెను-

భారతీయుల స్వాతంత్ర్య వాంఛ

విదేశపుపత్రికలు కొన్ని మనముయిదేవముచునను ఆ నిర్బంధ పెట్టి స్వాతంత్ర్యమునుడిగి అందము గా లాగుటకై మాచుచున్న ట్లునిందించుచున్నవి. ఎన్నో సంవత్సరాలు స్వాతంత్ర్యముకోసము పోరాటము సల్పినదేశమే మనలనీవిధముగా నిందించుటంత ఆశ్చర్యము గానున్నది- స్వాతంత్ర్యము కోరినంత మాత్రాన మనము నిర్బంధముగా అందము కోరుచున్న వాళ్లము నేట్లయితే అయ్యింగ్లీషుభాషయందుకు తెలియవలసిఉంచును- ఇంగ్లాండు బైటుపోయిలో యేమిజరిగినను మన స్వాతంత్ర్యసంరంభము మూతము అగదు- స్వాతంత్ర్యముకోసము మనము జీవించియున్నాము- దానికేమన జీవితాలను అర్పించెదము. ఈపనుముములో సర్వత్ర వ్యాపించి ఉన్న ద్వేషాన్ని నిష్కాపింప జేసీమాటలు చెప్పవలెనని నేను కోరుటలేదు- ఈ యుద్ధముతో ముప్పలిగా తీర్కొలిగినది- ప్రజలమనసులమ ధ్యేక పరిచిన దియుద్ధము- అందుచేత ప్రజలు ఏంఆరము నుగూడ సర్వము గ ఆలోచింపలేకున్నారు- ... వ్యము ద్వేషము ఆలోచనలో రాకుండ ... లేదు-

సర్వత్ర అసత్యము

బైటుపోయిలో ఇతరులు నకముంగా యోజించరు- సర్వత్రఅసత్యమేవినబడుచున్నది- అందును, బెర్లిను, టోకియోరేడియోలను తెలిసి పైవిషయలు- ఏదినిజము చెప్పుచున్నదో యెవరికిని తెలియదు. ఇంగ్లాండుఅమెరికాదేశములు కొంతఅతిగముతో ఉన్నవంటేడిపత్రికొందురు- ప్రజలకులో నముకచ్చినను సహించుడు- కానిఇంగ్లాండుఅమెరికాదేశాలలోని ప్రజలు భారతసమస్యపట్ల ద్వ... స్థితో చూచుచున్నారంటే మాత్రము విచారము గానున్నది. అతిప్పుడుత్రితోక్కుటతో వారికి స్థాలకోరిక ... మాదేశములో భారతదేశమువిషయములో సరకుము గా వ్యవహరించి ఉన్న విదేశచరిత్రయేవిధముగానడిచేదో ఆలోచించుడు. యుద్ధచరిత్రయే యింకొకవిధము గా ఉండెడిది.]

ఇంగ్లండుయొక్క సామ్రాజ్య తత్వము

(ఇంగ్లాండు యునైటెడ్ స్టేట్సు అవాంతరములందిచ్చిరను సామ్రాజ్యతత్వాలను సామ్రాజ్యమునకు కాలేకుండపట్టుకొనియున్నది- బ్రిటిషుప్రభుత్వము భారతప్రభుత్వముగూడ ఇండియను నేతలు కాంగ్రెసునుఒకటోనంబరు శత్రువుగా పరిగణిస్తున్న సవిషయము బాకువృత్తిమ గా కనిపించుచున్నది భారతప్రభుత్వము భారతదేశప్రజల నావిధముగా పరిగణించుచో వారివిషయములో యేవిధముగా వ్యవహరించవలెనో మాకు తెలియును. ... సమయమందుండియు యీ ప్రభుత్వము అవమానకరమగు ఆసామర్థ్యమును ప్రకటించుచుండెను.

శిథిలావస్థయందున్న విధానము

అసలువిధానమే పరిశీలించినది- పరపరలాడుచు శిథిలావస్థలో ఉన్న యీ భారతప్రభుత్వయంత్రముతో నేను సంబంధము పెట్టుకోగోరను- నేనవలువార్ ఫ్రంటు అడుచున్నారు- అందులో అనూహ్యమగు ఎక్కువవాస్తిగా తెలియున్నది- ఈ ఫ్రంటు లేకున్న పని కాంగ్రెసు ను ప్రతిఘటించుటయే అందుకు తేమియు లక్ష్యము చేయను- భారతప్రభుత్వముతోగూడ అమూర్తముగ సేనదుముచున్నని- ఒక్కసారి తెల్లవారిన పుటికి విపరీతము గా జనమును నిర్బంధించుటలో మాత్రము వారిసామర్థ్యము తెల్లకిగావచ్చును- ఎప్పుడోయాలో గా కే కాంగ్రెసు నాయకులమీద మళ్లీ యీ ప్రయోగం జరుగవచ్చును-]

పటేలుగారి సమర్థనము

నెహ్రూగారు ఉపపాదించినతీర్మానమును బలపరుచు సర్దారు వల్లభాయిపటేలుగారిట్లు చెప్పిరి:-

శుద్ధ అవివేకము

ఇండియాలో ఉన్న ౪౦ కోట్లమంది ప్రజలున్నా తమరక్షణము చేసుకపోయినట్లు వీరలున్నండియాలోవుండి శత్రువులతో పోరాడగల సమర్థులైన బ్రిటీషు అమెరికాదేశాలవారికుంటారిప్పుడు కూడ నమ్మకమున్నయెడల వారివమ్మకము శుద్ధఅవివేకమనియే నేనందును-

ప్రజలలో ఉత్సాహము

ఈ యుద్ధము మాభారతప్రజల యుద్ధమేగవశ దేశరక్షణ కొరకున్నా మేము శత్రువులలో యుద్ధముచేయ వలెను- ఆ నేర్పుతమైనఅభిప్రాయముభారతీయులకందరికిగూడ కలుగవలెను- ఇదికలుగనియెడల వార్తాపత్రికలద్వారానుయింతయధికముగా ప్రచారముచేసినను ప్రజలలో యింత్యధికమైన ఉత్సాహమునకలుగదు-వారు సర్వశక్తులను ఉపయోగించి శత్రువులతో పోరాడజాలరు-)

గాంధి మహాత్ముని ఉపన్యాసము

ఆగస్టు ౭వ తారీకున అఖిలభారత కాంగ్రెసు పరిషత్తుసభలో మహాత్ముడుపన్యసించుచు తీర్మానమువల్ల ఏర్పడుపరిస్థితులను గుర్తెరిగియే తమనిర్ణయమునొసగవలెనని సభ్యులకు హెచ్చరిక గావించిరి- భగవంతుడు తనకొకఅవకాశ మొసగెననియు ఈఅవకాశము జారవిడువరాదనియు చెప్పిరి. వారి ఉపన్యాసము ఈక్రింద ప్రకటింపబడినది.

"మీరీతీర్మానమునుచర్చించుటకుముందు ఒకటిరెండువిషయములను నేనుమీయెదుట నుంచదలచుచున్నాను రెండువిషయములను మీరు స్పష్టముగాగ్రహింపవలెను. నేనవ్యక్తితో ఈరెండువిషయములను మీయెదుట నుంచుచున్నానో అదృష్టిమునుండియే మీరువానిని విచారింపవలెను-తీర్మానము నంగీకరించుచో నేనుచెప్పినదంతయు మీరుతప్పకుండ అమలుచేయవలసియుండునుగనుక నాదృక్పథమునుండి వానిని విచారింపవలెనని నేనడుగుచున్నాను- ఇదిచాల బాధ్యతతోకూడినపని యుండును-

౧౯౨౦సం-లో మామూలుగా నేనెట్టులుంటినో యిప్పుడుకూడ నేనట్టివాడనగానున్నాను నాలోకనాలో నేదైన మార్పున్నదనుచో అనుగు ... వారున్నారు-ఇట్టిపక్షమేయుటకగినదే- వాటికి ప్రతికి నేనేమియునూరలేదు- కొన్ని విషయములో అప్పటికంటెనిప్పుడు వారు యొక్కరకముగా మేర్పడినది-అప్పటికియిప్పటికిని భేదమునిదియే- చలికాలములో ఎక్కువబట్టలు ధరించువాడు ఎండకాలములో వానిసెక్కువ గాధరింపక పోవుటవలన వరలినిలో మార్పుండునా? తేడోకమాట చెప్పుచుకొనుచుమాట చెప్పువాడనని కొందరనవచ్చును కాని, నాలో నెట్టిమార్పులేదని నేను మీకు తెలుపగలను- అహింసాసిద్ధాంతమునందు యింతవరకు నాకెంతనమ్మకముండెనో యిప్పుడుకూడ అంతేనమ్మకము నాకున్నది- అహింసాపద్ధతియందు మీకువిరక్తికలిగినయెడల నాతో మీరు రానక్కరలేదు-ఈతీర్మానము ... గావింపవలెనని నలవసరముగాని విధిగాని మీకులేదు-

పూర్ణా మొద మోద కావలెను

స్వరాజ్యము, స్వాతంత్ర్యము, మీకు కావలెనని నచో, నేనుమీయెదుటనుంచునదిపరిశుద్ధమైనదేయని మీరు నమ్మచో మీరు నా తీర్మానమునంగీకరింపుడు- అప్పుడే మీరు నాకుసంపూర్ణముగా తోడ్పడగలరు- లేకపోయినచో మీరు చేయుపనికి మీరుచింతింపవలసియుండును-తప్పు చేసి తరువాతపరితాపపడుచో అంతగా లాభముండదు-కాని ప్రస్తుతసందర్భమున మీరు దేశమునకుగూడ ... కలిగించినవారగుదురు- నేనుచెప్పుదానిని మీరుపూర్తిగా అంగీకరింపనిచో తీర్మానమువంగీకరింపవలదని నిరేమనుచున్నాను-కానిమీరు తీర్మానమునంగీకరించి, నేనుచెప్పుదానినిసరిగాఅర్థముచేసుకొనలేకపోయినచో సంఘర్షణ ఏర్పడదు-ఈసంఘర్షణ మి ... సంఘర్షణయే కావచ్చును- కాని సంఘర్షణమాత్రము కలుగకతప్పదు.

కాంగ్రెసు, భారత దేశమంతకు ప్రతినిధి సంస్థ

కాంగ్రెసు వాస్తవమైనది... నిప్పుడు తెలుపదగియున్నది- అ.భా.కాం. పరిషత్తుసభ్యులు ... సభ్యులవంటివారు- కాంగ్రెస్ సర్వభారతదేశము యొక్క ప్రతినిధి సంస్థయైయున్నది- ప్రారంభముండియు కాంగ్రెస్ యేదో ఒకపార్టీ, కాల్గి ప్రాముఖ్యము వహించియున్న సంస్థగా గాని, యేదోఒకసంఘము ఒక వర్గము, లేక ఒక రాష్ట్రపక్షమున పోట్లాడు సంస్థగా గాని యుండియుండలేదు- సర్వభారతదేశము యొక్క ... ప్రాతినిధ్యము మేము ప్రకటించుచున్నాము కాంగ్రెస్ వారు అడిగినను ఆనాటినుండియు చెప్పుచుండిరి, మీరు కాంగ్రెస్ రిజిష్టరులో నున్న సభ్యుల ప్రతినిధులు మాత్రమే కారు, సమస్త భారతజాతియొక్క ప్రతినిధులనియు మీపక్షమున నేను చెప్పుచుంటిని.

సంస్థానములు

సంస్థానాధిపతులు బ్రిటిషుఅధికారులచే సృష్టింపబడియున్నారు. వారిసంఖ్య 600 కావచ్చును. కానిబ్రిటిషుఇండియాయందును, భారతీయులసాంత

ముగ్గించుచున్న దేశముననున్న విశేషములు కల్పించు నిమిత్తమైనదేశ పరిపాలకులు వారినిప్పుడు చిరపరిచయము కలిగించేయున్నది. బ్రిటిషువారిండియాను, సంస్థానములను భేదముయున్న మాటనిజమే. కాని ప్రజలస్థితిలో నిట్టి భేదము లేమియు లేదు. కాంగ్రెసు సంస్థాన ప్రజల ప్రతినిధి సంస్థ యని చెప్పుచు ఆ సంస్థానములవిషయమై కాంగ్రెసు అనుసరించుచున్న నీతిని నాకెందుకో నిర్ణయింపబడి యుండెను. దానిలో కొన్ని మార్పులు జరిగి యుండవచ్చును కాని ప్రాతిపదికమాత్రము నేను నిర్ణయించినదే—సంస్థానాధిపతులే మిచెప్పినను తాము కోరుచుండినదానినే కాంగ్రెసు ను ఎవరో ఒకరు ఇచ్చుచుండుట సంస్థాన ప్రజలు గుర్తించెదరు. నేను కొంతకాలమునుండి ఈ పోరాటము కొనసాగించుచో దాని విరల సంస్థానాధిపతులకు కొన్న దానికే వారికి హెచ్చుగ నేలభించును. కొంతమంది సంస్థానాధిపతులతో నేను మాట్లాడితిని. వారు తమ నిస్సహాయతను తెలియజేసిరి. వారికంటె మనమేయెక్కువ స్వతంత్రులమనియు, బ్రిటిషు అధికారులు తమ్ము తిరిగి లేయనచ్చుననియు వారు చెప్పిరి.

హృదయపూర్వకముగా మీరు అంగీకరించిన నీ తీర్మానమును ఆమోదింపుడు. లేకపోయినచో నన్ను మిమ్ము గూడ మీరు కష్టముల పాలు చేసినవారగుదురు. నేను బాలద్ద సిద్ధముగ నున్న సాధన సామగ్రి పూర్వము నాకు లేకుండెను భగవంతుడు నాకు అవకాశమిచ్చియున్నాడు. ఈ అవకాశము నుపయోగించుకొనక పోవుట అవివేకము. నే నవష్టమగుటమాత్రమే గాక, భగవంతుడు నాకు ప్రసాదించిన అహింసయను అస్త్రరత్నమును గూడ నేను పారవేసినవాడనగుదును.

నేను కేవలము వినాశకుడను మాత్రమే కాదు

మీరే మార్గమునడుగవలెనో, ఎవరితో ప్రయాణము చేయవలెనో స్పష్టముగా తెలిసికొనవలెను. నాశము చేయుటయే నా పని యనియు, నిర్మాణశక్తి నాకు లేదనియు చెప్పవారికొందరు కలరు. ఇందుకు కారణము స్పష్టమే—నిర్మాణము గావించు అవకాశము నాకు కలుగలేదు. ఇట్టి అవకాశము కలుగుచో నేనెంతయు సంతసింతును—నిర్మాణము గావించి చూపెదను—సంస్థలను నాశము చేయువాడనను ఆరోపణము న్యాయమైనది గాదు. దీనిఅర్థము మీరు బాగుగా గ్రహించుచో, స్వాతంత్ర్యము వచ్చినప్పుడు మనము పునర్నిర్మింపగలమనియు, నాశమైనదానిని తప్పక మరల నిర్మింతుమనియు మీరు తెలిసికొనగలరు. మీలో మీకిట్టి విశ్వాసముండవలెను.

నియంతలకు తావులేదు

ఏదు రాష్ట్రములలో ప్రభుత్వాధికారము నిర్వహించు అవకాశము మనకు కలిగెను—మనము పరీక్ష మనుగడచేసియుంటిమి—బ్రిటిషుప్రభుత్వము వారు గూడ మనము చేసినపనిని ప్రశంసించియుండిరి—స్వాతంత్ర్యము రాగానే మీరుపనితీరును అప్పటికి మీరు నాయకులుగా నేనుండును. కాంగ్రెసు అహింసాత్మకమగు పద్ధతినిమీరు దేశమును నడిపెదరు—సైన్యముపై నాధారపడు నాయకుడు అధికారము హస్తగతమైనవెంటనే నియంతలగుదురు—కాని మనవ్యవస్థలో నియంతలకు తావులేదు—స్వాతంత్ర్యము సంపాదించుట మన ఉద్దేశము—ఈ ప్రయత్నమున నెవ్వరు బట్టినవారు నాయకులగుదురు. ఈ నాయకత్వము మీ నడక పార్టీ కొసంగవచ్చును—హిందూ యతనికి అధికారము నెందుకివ్వవలెనని మీరు గూడను—కాంగ్రెసులో చేరనివారికి గూడ అధికారము సంక్రమింపవచ్చును—ఈ విషయము నిర్ణయించువారు ప్రజలు—స్వాతంత్ర్యము నకై పోరాడినవారిలో అధిక సంఖ్యాకులు హిందువులనియు, ముస్లిములు, పార్సీలు, క్రైస్తవులు నిమిత్తమాత్రముగా స్వాతంత్ర్యము లభించినప్పుడు వారి అవకాశమువంతయు మారిపోవును.

బ్రిటిషువారిని ద్వేషింపరాదు

బ్రిటిషువారిని ద్వేషించువారు కలరు—బ్రిటిషువారితో విసిగిపోయితిమని చాలమంది చెప్పుచుండగా నేను వింటిని. ఆంగ్లేయునికిని, సామ్రాజ్యతత్త్వముపై నాధారపడునాంగ్లేయుల ప్రభుత్వవిధానమునకును సామాన్యప్రజలు భేదము చూడజాలరు—వారికి రెండునొకటే—జపానువారు వచ్చినను అభ్యంతరము లేనివారు గూడ కలరు—ఒక యజమానికిబదులు మరియొక యజమాని వచ్చునని బహుశః వారనుకొనవచ్చును, కాని ఇది చాల భయంకరమైన భావము—మీరు మనస్సునుండి తొలగించుకొనవలెను.

ఇది చాల క్లిష్టసమయము—శ్రీ మవులానాగారు చెప్పినట్లు, మనమిది నిర్వర్తించగలమో యెంతమాత్రము ధర్మము కాదు—ఈ యుద్ధములో నోడిపోవలసి బ్రిటను, మిత్రసంఘమిది నా మాత్రమే—ప్రన్యపరాజయము చేయుచున్నాము—మీ మహత్తరమైనకార్యముకై త్రుమ సంసిద్ధులైయుండిరి—ఈ పోరాటము మనకు రాకుండునని చెప్పరాదు—ఆపదలో దైర్యము కోల్పోకయే అప్పుడు పడవేసినటువంటి వీరులే మనము—పోరాడి మనము స్వాతంత్ర్యము సాధించెదము—స్వాతంత్ర్యము అవసరమునుండి ఊడిపడదు—కఠిన త్యాగముగావించి, మనబలము నుపయోగించినప్పుడు బ్రిటిషువారు మనకు స్వాతంత్ర్యమియ్యకతప్పదని నేను బాగుగా నెరుగుదును.

బ్రిటిషువారిపైగల ద్వేషమును మనము మన హృదయములనుండి తొలగించుకొనవలెను—ఇట్టి ద్వేషము మాత్రము నా హృదయమునందు లేదు—బ్రిటిషువారియెడల నాకు గల మిత్రభావము ఇదివరకు కంటెను యిప్పుడు హెచ్చినది—ఇందుకు కారణము స్పష్టము—ఇప్పుడు వారు ఆపదలో నున్నారు—వారు చేయుచున్న తప్పులను తెలియజేయుట మిత్రుడనగు నాధర్మమైయున్నది—వారొక గోతిలో పడిపోవుస్థితిలో నున్నారు—నాస్థితియిట్టిదిగా లేదు—కనుక, వారు నాచేతులు తెగగొట్టవలసిన వచ్చినను వారిని గోతినుండి తప్పించుట మిత్రుడనగు నా కర్తవ్యమైయున్నది—

అహింసావిధానమునకు అపకీర్తి నిరానీయవలదు

ఈ మాటలను కొందరు నవ్వవచ్చును కాని నేను చెప్పునదినిజము—నా జీవితములో మున్నెన్నడు ప్రారంభించనంతగొప్పయుద్ధమును నేను ప్రారంభింపబోవు సమయమున బ్రిటిషువారియెడల నా హృదయములో కొంచెమైన ద్వేషమునుండజాలదు—కష్టములలోనున్న సమయమున వారిని మరియొక గెంటుగెంటవలెనను ఉద్దేశము నాకెంతమాత్రము లేదు. ఎప్పుడు నాకు ద్వేషము లేదు. క్రోధోద్రిక్తులై యొక నేరవారుని మ్మొలను కోల్పించినను మీరు అహింసనువిడనాడరాదు—అహింసావిధానమునకు అవమానము కలిగింపరాదు—ఇట్టిదిసంభవించుచో నేను ప్రాణముతో నుండనని మీరు నమ్మవచ్చును—మీ దౌర్జన్యమునకు గడించునో రక్తము వల్ల కలిగిన పాపము మీ నెత్తికి చుట్టుకొనును—ఈ విషయమును మీరు అర్థముకానిచో తీర్మానమును నిరాకరించుటయే ఉత్తమము—తీర్మానమును నిరాకరించినచో మీకు కీర్తి కల్గును—మీరు గ్రహింపజాలని దానికి నేను మిమ్మెట్లు తప్పుబట్టగలను?

బ్రిటిషువారు అపజయము గాంచరు

ఇప్పుడు జరుగుచున్న పోరాటము విషయమై మీకొక విషయము తెలిసికొనవలెను—బ్రిటిషువారు అపజయము గాంతురని యెన్నడును నమ్మలేదు—నేనెప్పుడు నిట్టురలు చియుండలేదు—మీరు గూడతలపవద్దు—బ్రిటిషువారు భీరువులని నేనెన్నడు తలపను—బ్రిటనులోగల ప్రతిమానవుని అహంకారము వారుపోటమి నంగీకరింతురని నేననుకొనను—వారు ఓడిపోవచ్చును—తిరిగి జయించవచ్చు ధైర్యముతో బర్మా, మలయా మున్నగు దేశములను విడనాడినట్లే వారు మనలను గూడ విడనాడవచ్చును—అదివారి యుద్ధవ్యూహరచనావిధానము కావచ్చును—వారు తెల్లిపోదురనుకొనుడు? మనస్థితియేమగును? అప్పుడు జపాను యిచ్చటికి వచ్చును—జపానువచ్చుచో చీనా బహుశః రష్యాగూడ ఓడిపోవును—ఈ విషయములలో పండితనెహ్రూగారు గురువు—రష్యా చీనాలు ఓటమికి కారణభూతుడనగుట నాకెంతమాత్రము యిష్టములేదు ఇట్లు జరుగుచో నామీద నాకే అసహ్యము కలుగును—

త్వరలో ముగింపవలెనను తలంపు

క్షిప్రముగా ముందుకు వెళ్లవలెనని నేను కోరుచున్న సంగతి మీకు తెలిసియేయున్నది కాని మీరుకోరునంతక్షిప్రముగా నేను ముందుకు వెళ్ళుటలేదేమో? ఈ వ్యవహారము త్వరలోపుగా ముగియవచ్చునని పర్దార్ పటేలుచెప్పినట్లు తెలిసినది—నేనుఅతిక్షిప్రముగా ముందుకు వెళ్లగోరను—ఈ వ్యవహారములోపుగా ముగియుచో అదివిచిత్రముగా నేయుండును—ఇంతత్వరగా ముగియుచో బ్రిటిషువారిహృదయము కరిగిందని అర్థమగును. బ్రిటిషువారికి విరోధము కలుగగ తమకైపోరాడు కొనువారిని చెరసాలల్లో నుంచుట తప్పని వారు గ్రహింపవచ్చును—జిన్నాగారి మనస్సును గూడ మారవచ్చును. పోరాటము

చున్నవారు స్వదేశస్తులనియు, తానీసమయము లోనూరకుండిన పాకిస్తానువలన ప్రయోజనమేమియు కలుగదని అనుకొనవచ్చును—అహింసలో మన మెక్కువమర్యాదముపోలేదని నేనెరుగుదును—కనుక అత్మిమాత్రకలుగునో, ఎప్పుడు అపనమ్మకము లోమనమేనిరసనసమును కలిగి వచ్చును, భగవంతుడు మనకుతోడ్పడి నవనీయము నేమైనను.

బ్రిటిషువారు భారతదేశమునువిడిచిపోవలెనని నేను మొదటప్రారంభించినప్పుడు, నేనదోవిధంగా విషయమును చెప్పుచున్నానని నిరాశజెందియున్న భారతదేశ ప్రజలు తలంచిరి—మీరు నిజమైన స్వాతంత్ర్యము కావలెనని మీరందరు ఏకముకావలెను—అందరు ఏకమైనచో నిజమైన ప్రజాప్రతినిధిప్రభుత్వమేర్పడును—ప్రపంచములో ఇదివరకెన్నడును నిర్వహించబడని ప్రజాప్రతినిధి ప్రభుత్వవిధానమేర్పడును—నిజమైన ప్రజాప్రతినిధి ప్రభుత్వమునకు ప్రయత్నములుగూడ జరిగియుండలేదని చెప్పవలసియున్నది—ఫ్రెంచి విప్లవము గూర్చి నేను చాలా చదివితిని—చెరసాలలో కార్లైలు వ్రాసినగ్రంథములు చదివితిని ఫ్రెంచి ప్రజలయెడల నాకు చాల అభిమానము కలదు—రష్యా విప్లవము విషయమై నెహ్రూ పండితుడు నాకెన్ని విషయములు తెలియజేసెను—కాని ప్రజలకై వారు పోరాడినను, నామనస్సులోనున్నట్టి నిజమైన ప్రజాప్రతినిధి ప్రభుత్వమునకై వారుపోరాడలేదని నా యభిప్రాయము—ప్రజాప్రతినిధి ప్రభుత్వమునగా సంపూర్ణమగు వ్యక్తిస్వాతంత్ర్యమని నా యర్థము—నేను చరిత్ర బాగుగా చదివితిని—కాని అహింసద్వారా ప్రజాప్రతినిధి ప్రభుత్వమేర్పరచుట కింతగొప్పయుద్ధము యెప్పటనుజరిగినట్లు నాకు కనబడలేదు—ఈ విషయము గ్రహించినచో హిందూముస్లిముల విభేదములను మీరు మరచిపోయెదరు—

అహింసను కార్యవిధానముగా నంగీకరింపుడు

నాతోకప్పలకలెను ండుటమనకిష్టము లేదని మీరు మనుటనున్న తీర్మానము తెలుపుచున్నది—ప్రపంచ సమాఖ్యకై మనము ప్రయత్నించుచున్నాము—ఇట్టి యహింసాద్వారా గానియెట్లు సమకూడును? మనము అహింసాసాధనము నవలంబించినప్పుడే ఆయుధవిసర్జనము సాధ్యమగును—నేను కేవలము ... కొందరనవచ్చును—కాని నేను నిజమైన 'బనియా'నని చెప్పగలను.

స్వరాజ్యము సాధించుటయే నా పని—ఈతీర్మానమును మీరు అంగీకరింపనిచో నాకు దుఃఖము కలుగదు—పైగా ఇప్పుడు మీరు నాపై పెట్టబోవుచున్న బాధ్యతనుతొలగించినందుకు నాకు అపరిమితమైన సంతోషము కలుగును—అహింస నామతము—ఈ యహింసను మీరు కార్యసాధనముగా మాత్రమవలంబింపవలెనని కోరుచున్నాను—నియమ నిగ్రహములు గల సైనికులవలె మీరు దానిని పూర్తిగానంగీకరించి, పోరాటములో చేరునప్పుడు దానిని వదలకుండ అనుసరింపవలెను—

నాలుగవ పేజీ చూడుడు

కాంగ్రెసు క్రొత్త తీర్మానానికి గాంధి మహాత్ముని వ్యాఖ్య

బొంబాయి ఆగస్టు ౬

గాంధిమహాత్ముడు అసోసియేటెడ్ ప్రెస్‌కు ప్రత్యేకముగా ఇంటర్‌వ్యూ ఇచ్చుచు- కాంగ్రెసు కార్యసమితిచేసిన క్రొత్తతీర్మానముమీద కొన్నిప్రశ్నలకు జవాబిచ్చెను-

ప్రశ్న:- "ఈతీర్మానమునకర్థము శాంతియా, యుద్ధమా? ఇదియుద్ధప్రకటనమే అనికొందరుముఖ్యముగాబ్రిటీషువిలేఖరులు వ్యాఖ్యానించుచున్నారు- తీర్మానములోనికొన్నిమాటలు పేరాలే ముఖ్యమైనవనిఅనుచున్నారు-

జవాబు:- అహింసాసమరములో అదిసాగుచున్నను సాగకపోవుచున్నను ఎల్లప్పుడు శాంతికే ప్రాధాన్యముండునుతప్పనిసరిఅయినప్పుడే యుద్ధము-

ప్రశ్న:- తాత్కాలికప్రభుత్వము తక్షణమే ఏర్పడగలదనిమీరుభావింతురా? అయితే అదిఏవిధముగరూపుదాల్చగలదందురు? అఖిలభారత కాంగ్రెసు సమితిలో తీర్మానముఆమోదించబడుటకు ఉద్యమముప్రారంభమగుటకు నడుమకొంత వ్యవధికుండగలదని మీరుభావింతురా?

జవాబు:- బ్రిటిషుదాత్రిపంచ్యాన్నిభౌమత్వముతో స్వాతంత్ర్యము లభించినప్పుడు తక్షణమే తాత్కాలికప్రభుత్వము ఏర్పడగలదని నేను నమ్ముచున్నాను- యిప్పట్లో అది అహింసమీదనే ఆధారపడవలెను- సర్వతో ముఖవిశ్వాసము చూరగొనుటకు ఇందులో అన్నిపక్షాలకును ప్రాతినిధ్యము ఉండును-

బ్రిటనుతో రాయబారములు

ప్రశ్న:- సమష్టి పోరాటము సాగించుటకు మునుపు బ్రిటిషుప్రభుత్వము కాంగ్రెసుతో రాయబారాలుజరుపునని మీరు భావింతురా!

జవాబు:- కాంగ్రెసుతీర్మానము ఆమోదింపబడుటకు ఉద్యమముప్రారంభమగుటకు మధ్య కొంతవ్యవధికుండాలని నేనునిశ్చయముగాకోరుచున్నాను- నేనుతలచినచో యీమాటలు వచింపబడిన అనవచ్చునో లేదో నాకుతెలియదు- కానీ తప్పకుండాప్రాయిక ఒకఉత్తరం వెళ్లగలదు- ఇది అంత్యసందేశముకాదు గానిసంపూర్ణముగా ఎలాగయినా మార్పవలెననువిజ్ఞాపన- దానికి అనుకూలమైనజవాబు వచ్చిన రాయబారాలకు అది ప్రాతిపదిక కాగలదు.

ప్రశ్న:- అఖిలభారతకాంగ్రెసుకమిటీ చేయగల "క్విట్‌ఇండియా విజ్ఞాపన"కు బ్రిటిషు ప్రభుత్వముసంయుక్తరాజ్యాలు జవాబుఇచ్చుటకు మీరుఎంతకాలము వేచియుండగలరు?

జవాబు:- బ్రిటిషుప్రభుత్వముఇండియానుంచి వైదొలగిపోవలెనని కోరుచున్నామంటే అందుకు దురభిప్రాయమునుకలుగజేయుటకుమాత్రముకాదు. ఎదోజరుగుదాక యుద్ధమునకు నెట్టుకొని ఆగదు-స్వతంత్రభారత ప్రజానీక సహాయముతో యుద్ధకృషికి అనుకూలముగామార్పవలెనని వర్కింగుకమిటీ అనుకొనుచున్నది- ఇదియంతయుకూడ త్వరలో జరుగవలసియున్నది- వాటికన్నా బ్రిటిష్ గాని కాంగ్రెస్‌గాని ఏదో విపరీతపరిస్థితిలో తప్ప ఒక్కరోజుయినను అనుసరించుట భావ్యము కాదు.

ప్రశ్న—ఇండియాకు అధికారమునువదలిపెట్టుచున్నట్లు బ్రిటిష్‌ప్రభుత్వము ప్రకటించినప్రభుత్వస్వరూపాన్ని నిర్ణయించమనుట అత్యావశ్యకమాయనవచ్చుననే అర్థము కాంగ్రెసుతీర్మానములో వున్నదా!

జవాబు—నాకు సంబంధించినంత మట్టుకు నేనెప్పుడును వ్యవధినిష్యమును ఆలోచించలేదు. సహజముగా ఇతరవిషయములు తాత్కాలిక ప్రభుత్వముతో మాట్లాడి తేల్చుకోవలసినవిషయాలు.

విదేశీయవిలేఖరులు వేసినప్రశ్నలకుజవాబిచ్చుచు మహాత్మాగాంధి కాంగ్రెసు తీర్మానములోని అంశాలను మరికొంత వివరించెను.

ఒక అమెరికను విలేఖరుడు ఇట్లు ప్రశ్నించెను.- "జపాను పట్ల మీరైఖరిగురించి అమెరికా ఇంకా ఆందోళన పొందుచున్నది- జపానుతో రాయబారములు జరుపవలెనని ఇదివరకు ఎప్పుడైనా అనుకొని ఉన్నప్పటికిని ఇప్పుడునుకుఅనుకొనుటలేదని మీరుహామీయివ్వగలరా?"

జవాబు — ఇవ్వజాలను. ఎందువల్లననగా జపానుతో నేను వ్యవహరించవలసి వచ్చినస్వతంత్రభారత ప్రభుత్వముఅందుకు నాకు అనుజ్ఞనిచ్చిన, కేవలముమిత్రరాజ్యాలకొరకు నిమిత్తము అనవసరముగా ప్రయత్నింతును- ఇది ఒక స్వప్నశీలిప్రయత్నమే కావచ్చునుగాని ఇంతవరకు యుద్ధకృషికేమీ హానికలుగదు-బాధిత మానవకోటి తరపున స్నేహపూరిత సూచనజరిగినప్పుడు జపాను దానిని తిరస్కరించిన ఆవిజపానుకే అపకీర్తిదాయకము-తనుకాలయానికి భంగకరముగా ప్రవర్తించదని మిత్రరాజ్యాలనమ్ముచున్నవ్యక్తితనంతటతానుగాఇటువంటి రాయబారానికి పూనుకొనినమిత్రరాజ్యాలు వద్దుననినేనునకొనను-తనతరపున శాంతిరాయబారాలకు దూతగా ఇతనినిపంపుచున్నట్లు మిత్రరాజ్యాలు భావించవలసినదిలేదు-అయినను నాదివాస్వప్నమని కొట్టివేయుదురు-నన్నుయమస్వాతంత్ర్యము రావలెను-తర్వాతస్వతంత్రభారత ప్రభుత్వము నాకు అనుజ్ఞనివ్వాలి-సంయుక్తరాజ్యాల కొత్తమిత్రునిగా ఇండియా మానవశ్రేయస్సుకై నేనుదౌత్యం సాగించుటకుసంయుక్తరాజ్యాల అనుమతికూడా కోరవలెను-

ప్రశ్న— యుద్ధానంతర స్వాతంత్ర్యముగురించి వాగ్దానంలో మీకునమ్మకములేదా?

ఆలస్యము హానికరము

జవాబు—సంయుక్తరాజ్యాల క్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని నేనుఅనేకసార్లు కాంగ్రెసువాదనను తెలిపినఅనేకకారణాలనుబట్టిఆలస్యముహానికరము-యుద్ధానంతరము స్వాతంత్ర్యమునిచ్చేదాని అంతమేపోయినది-స్వాతంత్ర్యసంపాదనకు తామేమి ప్రయత్నము చేసినట్లు ఇండియా భావించలేదు-అనేకవిధాల సాయపడగలిగి ఉండికూడ తోడ్పడలేదనిఇండియాకంటెపెద్దదేశానికది ఎంతోఅవమానకరము-

నిజముగా ఈసహాయముతలనమిత్రరాజ్యాలకువిజయముతప్పదని నేనుఎన్నోసార్లు అన్నాను-కాంగ్రెస్ ఇటీవలచేసినప్రతిచర్యకుఎంతోఅర్థమున్నది-ఆదృష్టినుండి చూచినకాంగ్రెస్‌కోర్కె ఎంతమహోదారమైనదో తెలియును-అట్లుచూడనివిమర్శకులకు ఇదెంతఅవశ్యకమైనది బోధపడదు-

ప్రశ్న — పూర్తిగానున్నట్లయితే ఎంతఅల్లరిపెట్టగలరో అమెరికనులకు తెలియవచ్చునట్లు గావించుచు కొంగల అహింసాత్మకచర్యలలో ఏదోఒకటిప్రస్తుతము విమర్శింపగలరా!

జవాబు—చాలాబాగున్నది మీప్రశ్న-దానికి నేను జవాబుగూడఇవ్వగలను-కానినాస్వభావము అందుకు అటంకము కలిగించుచున్నది-కాబట్టి మీరు తెలిసియున్న అమెరికనులు ఏమికొనిపోవలెననదని నేను కోరుచున్నాను-తమసహజ కుతూహలము కొంచెము మాని, నాప్రతిచర్యతో నేను పెట్టగలఅల్లరినిమాను దురదృష్టముగమరికి పట్టకుండనప్రజాభిప్రాయమును సుముఖముచేసుకొనుటకు అమెరికనులుప్రయత్నించుట మంచిది-

ప్రశ్న—కానినో ల్లంఘనము తప్పకుండమిత్రరాజ్యాల యుద్ధకృషికి భంగముకలిగించునదికాదు-అదిమీకు ఇష్టముకాదని మీరే యనుచున్నారుకదా- అటువంటప్పుడు ఎంత త్వరగా గెలువగలవని మీఉద్దేశము? అలా శీఘ్రవిజయము లభించుటకు సర్వతోముఖముగ సమ్మెఅవసరముకాదా?

జవాబు ప్రజలునమ్మినను నమ్మక పోయినను అహింసాసమరములలో అభ్యుదయమాట లేకుండునేది అని నేను ఒప్పుకోవాలి. నాకుఏపాటిబలమున్నా అదివాడకాదు అదంతయుసత్యాగ్రహమునుండి నాకు సంక్రమించినది ఈదేవునిపక్కడో మేము ఆలోచించు వాళ్లోసత్యాగ్రహులపుట్టలోనుంచిన్నాను కాంగ్రెస్ జనరల్ సేక్రటరీ నేను ప్రతిపాదించిన ప్లానును, ప్యూహాలు ... సాధన...

అయితే శీఘ్రవిజయానికి సర్వతో ముఖముగ సమ్మెఅవసరమని మీరన్నమాట సరియైనదే- ఆ విషయమై నేను ఆలోచించలేకపోలేదు. కానిసమ్మెఉద్యమము ప్రారంభించుట స్థిరబుద్ధితోకాదనివిక్కిలి సున్నితమైనదిగా చేయుచున్నదని అనిఎన్నోసార్లు చెప్పినట్లుగా నేను అత్యంతజాగరూకతతో మెలగబోవుచున్నాను. సర్వతోముఖముగ సమ్మెఅవసరమని తోచినప్పుడుమాత్రమే నేనుదానికి పూనుకొందును.

కాష్టాలగడను సేద్యానికిచ్చుట

(ఒ-వి) కొలనుపాక ౹౹—

[illegible]

వడ్డి రామనాథం
వరంగల్ జిల్లాసంఘ కార్యదర్శి

ఖమ్మం జాగీరు పన్నులు

[illegible]

సాలెపల్లిను కోమటి పెండ్లాడుట!

పెద్దముల్ (గుల్బర్గాజిల్లా) 3-౧౧-౧౩౫౧ ఫ.

[illegible]

గ్రామపరిశుభ్రత లోపము

[illegible]

ధరల కంట్రోలు

[illegible]

సదాశివపేట ఆర్యసమాజ కార్యకర్తల అరెస్టు

[illegible]

జి. రఘునాథ్ మల్ బ్యాంకరు

[illegible]

చందా వివరాలు
సంవత్సరము చందా 2 పావలే రూపాయలు
ఆరునెలలకు „ 3-0-0 „
బ్రిటిష్‌ఇండియాలో సం|| చందా ౬ కల్దారు
విడిప్రతి 0-1-9
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only popular paper
that reaches the masses
in the Dominions

Best Medium
For
Advertisement

Volu 17 — No 29 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | **13—8—194**

అ. భా. కాంగ్రెసుపరిషత్తు సమావేశము

(అయిదవ పేజీ తరువాయి)

అఖిలభారత కాంగ్రెసు పరిషత్తు సమాప్తి

ఆగస్టు 8వ తేదిన అఖిలభారత కాంగ్రెసు పరిషత్తువారు నెహ్రూగారు ప్రతిపాదించిన కార్యసమితితీర్మానమును అత్యధిక సంఖ్యాకు లామోదించిరి. తీర్మానమునకు ప్రతికూలముగ 13మంది మాత్రమే ఓటుచేసిరి.

కార్యసమితి తీర్మానమునకు కొన్ని సవరణలు ప్రతిపాదింపబడెను. ఈసవరణలనుగూర్చి చర్చలు జరిగెను.

సవరణలనంతరము మౌలానా మూరుద్దీన్ బిహారిగారు ఉపన్యసించుచు, మనం పోరాడేది దేశస్వాతంత్ర్యంకొరకు. హిందూ మహమ్మదీయ సఖ్యతయేర్పడితేగాని ఉద్యమంలో చేరజాలమనిచెప్పుటవిద్యుల ఒకసాకుగా చెప్పి తప్పించుకొనుచున్నారు. దేశమంతా మహమ్మదీయులీ ఉద్యమంలో చేరవలసినదని చెప్పిరి.

పండిత నెహ్రూగారి సమాధానము

చర్చకుప్రత్యుత్తరమిచ్చుచు పండిత నెహ్రూగారు ఇట్లుచెప్పిరి:-

ఈతీర్మానము బెదరించుటకు కాదు. భారతదేశము స్వతంత్రదేశమైనప్పుడే సహాయముచేయుటకని తీర్మానము తెలుపుచున్నది. మనకోరిక నెరవేరునంతవరకు సంపూర్ణ పోరాటము సంప్రాప్తమగును. ఈవిషయమును తీర్మానము స్పష్టముచేయుచున్నది.

ఈతీర్మానము ఆమోదించుచోనదిఒకఅ భా. కాం-పరిషత్తువారి అభిప్రాయమును మాత్రమే వ్యక్తీకరింపదు. యావత్తు భారతదేశముయొక్క అభిప్రాయమును ప్రకటించును. ప్రపంచములో నిజమైనస్వతంత్రము నెలకొల్పవలెనన్న అభిప్రాయమును తీర్మానము స్పష్టము చేయుచున్నది. నేను చెప్పదలచుకొన్నాను. బ్రిటను ఈ తీర్మానమునంగీకరించి తీర్మానముకోరినవిధముగ చేయుచో ఒక్క భారతదేశములో మాత్రమే గాక ప్రపంచమంతటను చాలమార్పులు కలిగినట్లు వారెరుగుదురు. ఈతీర్మానము నంగీకరించుచో యుద్ధముయొక్క స్వరూపమే పూర్తిగా మారిపోవును.

ఇప్పుడు జరుగుచున్న యుద్ధముకేవలము ఒక ప్రపంచవంటిదిగాదు మాత్రమే యని తలంపరాదు ప్రపంచమంతటిని ఆవరించుచున్న ఒక మహావిప్లవమునకు ఈ యుద్ధము నాందియైయున్నది. ఈ తీర్మానమును బ్రిటను అంగీకరించుచో ఈవిప్లవతత్త్వమును కనుగొనుచు ప్రవర్తించవలెను. ఈయుద్ధముతోనే అంతముకావచ్చును. లేదా ఇంకొంతకాలము జరుగవచ్చును. కాని ఈ విప్లవము పరిసమాప్తమగునవరకు ప్రపంచములో శాంతిసమత్వము లేర్పడజాలవు. పాశ్చాత్యదేశనాయకులు ఈవిషయము గ్రహింపకుండుటయు గ్రహించినను గ్రహించినవారివలె వ్యవహరింపకుండుటయు గొప్ప దుర్దృష్టము. ఇంకను వారు పాతపద్ధతులనే ఈ యుద్ధమును కొనసాగించుచున్నారు. క్రొత్త భావముల క్రొత్తవిధానముల నిర్మించుటవల్ల కలుగు లాభములను గుర్తింపకున్నారు. వారెట్టి స్థితియందున్నారో నేను గూడ నట్టిస్థితియందే యున్నచో నేనుగూడ నవిధముగా చేసియుండెడివాడనేమో! కాని మానవకోటివ్యవహారములను సంచలింపజేయుచున్న భావపరంపరలను వారు కనుగొనకున్నారని చెప్పకతప్పదు. ఈ విషయమును గ్రహించుకరకు వారికి విజయముకలుగదు. పాశ్చాత్యదేశనాయకులు నీతి నేర్చుకొనవలె నాకయని ఆశించుచున్నాను.

ఆంగ్లో-సాక్సనుజాతి అన్నిజాతులకంటె గొప్పదనుఅహంభావమును చర్చిలుగారును, యితర బ్రిటిష్ప్రజలుపిడవాడకున్నారు. ప్రపంచమంతటను ఆంగ్లో-సాక్సనుజాతి తనప్రభావమును నిరాఘాటముగా సగర్వముగా సాగించగలుగుదురనియు మహమ్మదనిచర్చిల్ గారిటీవల చెప్పియుండిరి. ఆంగ్లో సాక్సనుజాతికంటె సత్యమగు జాతులు ఈప్రపంచములోకలవని నేను బ్రిటిషువారికిని, అమెరికను లకును జ్ఞాపకము చేయుచున్నాను. ఈజాత్యహంభావమునుకలిగియున్నయెడల ప్రపంచప్రజలు సహింపరు.

జర్మనీ, జపానులతో పెట్టినఉద్యమము మిత్రమండలివారి ఉద్యమముకంటె అధ్వాన్నమైనదగుటచేత, మిత్రమండలి ఉద్యమము మెరుగని చెప్పవచ్చునేగాని, మిత్రమండలివారిఉద్యమము ధర్మబద్ధమైనదని చెప్పవీలులేదు. భారతదేశమునకు స్వాతంత్ర్యమొసంగుచో, యుద్ధస్వరూపము సంపూర్ణముగామారుటమాత్రమే గాక, మిత్రమండలివారి ఉద్యమము ధర్మబద్ధమైనదిగూడనగును. ఇందువలన జర్మనుప్రజలలోను జర్మనీకితోడ్పడుచున్న ప్రజలలోనుగూడ మార్పుకలుగును. "తర్కబద్ధ వాదోపవాదములు కావలెననని."

సభలో హర్షధ్వనులు చెలరేగుచుండగా కార్యసమితితీర్మానము ఆమోదింపబడెనని అధ్యక్షులైనఅజాదుగారు సభలో ప్రకటించిరి.

మహాత్ముని దేవి ఉపన్యాసము

గాంధి మహాత్ముడు సభలో హిందీలోను, ఇంగ్లీషులోను ౧౨౦ నిమిషములు ఉపన్యసించెను.

సభాకార్యక్రమమును సమాప్తముచేయుచు కాంగ్రెసుమహాసభాధ్యక్షుడగుమౌలానాఅబుల్ కలామ్ అజాదుగారిట్లు చెప్పిరి:-

"ప్రస్తుతము జరుగుచున్న ఈప్రపంచమహాసంగ్రామమునందు భారతదేశము ఒకపక్షమునవహించియున్నది మాత్రమే పోరగలుగును. భారతదేశముయొక్క ధర్మము గాప్రవర్తించినగాని, అనగా భారతదేశమునకు స్వాతంత్ర్య మొసంగినగాని ఈయుద్ధములో పాల్గొనుట శక్యమగునా! భారతీయులకుగలుగును. స్వతంత్రభారతదేశము మిత్రమండలివారికి హృదయపూర్వకముగా తోడ్పడుననిబ్రిటిషు ప్రజలకు, ఇతరమిత్రమండలి రాజ్యములకును తెలియచెప్పుటకు నేను సాధ్యమైనదంతయుచేయుచు ఇట్టిప్రయత్నముగావించుట కర్తవ్యమనుని నేనునమ్ముచున్నాను. ఇట్టిప్రయత్నమువలన కాంగ్రెసుబలపడునేగాని బలహీనమెన్నటికిని గాదు. మనమిట్టి ప్రయత్నములుచేసినను మిత్రమండలిరాజ్యములు ఐక్యమై పట్టిననో వారికినష్టముకలుగును గాని భారతదేశమునకు నష్టముకలుగదు.

మనమిప్పుడు గావించిన తీర్మానమును బ్రిటిషువారు తిరస్కరించినను, చీనావారికిని, అంతర్జాతీయ రష్యావారికిని పంపుచున్నాము. మన ప్రయత్నములన్నియు నిరర్థకములైనచో దృఢనిశ్చయముతో, దేనికైనను సిద్ధపడి, మనవిజయమో, ఓటమో చూచుకొనుటకు ముందుకుసాగవలసినదే యని దృఢనిశ్చయముతో, ముందడుగువేయుట భారతీయుల కర్తవ్యమైయుండును.

హిందువులకు మహమ్మదీయులకు ఐకమత్యము కలిగించుటకై కాంగ్రెసువారెన్ని ప్రయత్నములో గావించియుండిరి. కానియిప్పుడునూనను ప్రయత్నముగావించినను ముస్లింలీగువారు ఈప్రయత్నములను కొనసాగనీయకపోయిరి. రాయబారములు ప్రారంభించుటకుముస్లింలీగువారు యిష్టముగానున్నచో, కాంగ్రెసువారికిచ్చుచెప్పియిట్టి రాయబారములు జరగుటలలో ప్రారంభమునకు వట్టుచేసెదను. కానీ తిరిగి నేను ప్రయత్నముగావించినప్పుడెల్ల లీగువారలపుడు మూకిడియుండి సిద్ధమంబడిక కదలకుండ చేయుచునుండిరి"

సభ సమాప్తమయ్యెను.

గాంధిమహాత్ముని కడపటి ఉపన్యాసము

కార్యసమితివారి తీర్మానము ఆమోదింపబడగానే మహాత్ముడుఉపన్యసించుచు మీరు భారతీయులందరు స్వతంత్రులమను భావముతో సంచరింపవలెనని ఉద్బోధించిరి.

సంస్థానాధీశులు ప్రజలకుట్టిలగవనిచేయవలెననియు తనజీవితకాలములో తేలనూర్చుకలుగవలెననియు అట్లుజరుగనిచో తనఅనంతరము నెహ్రూగారు సంస్థానాధీశులవిషయమున తమవ్యక్తితకుపరచుయు హెచ్చరిక తెలిపిరి. పత్రికాధిపతులుపత్రికాప్రకటన మానుకొనవలెనని యు, స్వతంత్ర భారతదేశములో మరల ప్రకటనకప్పుడుకొనవచ్చుననియుచెప్పిరి. ప్రభుత్వోద్యోగులు వెంటనే రాజీనామాచేయనక్కరలేదనియు కాంగ్రెసునిర్ణయమును తాముఆమోదించుచున్నట్లు ప్రభుత్వమునకు తెలుపవలెననిరి. విద్యార్థులు ఉపాధ్యాయులువిద్యాసంస్థలను వదలివచ్చుటకు సిద్ధముగనుండవలెననిరి.

గాంధిమహాత్ముడు ఇంగ్లీషులో ఉపన్యాసమునిట్లుచెప్పిరి:-

"నేనుప్రారంభింపనున్న ఉద్యమములో మీకు నాయకుడుగా గాకుండ మీభృత్యానుభృత్యుడుగాపనిచేసెదను. ఎవరైతేఅవిధముగా సేవచేతురో వారేనాయకులగుదురు. నేనుయీదేశానికి ప్రధానసేవకుడను. నేను అవిధముగానే భావించుచున్నాను. కొన్నివారాలనుండియీదేశములోను, విదేశాలలోను నామిత్రులనేనావిజ్ఞతను, చిత్తశుద్ధిని శంకించుచున్నారు. నాలోవిజ్ఞత్వము లోపించవచ్చునేమోగాని చిత్తశుద్ధిమాత్రములోపించదు. అదినాకుదివ్యమణివంటిది. నాకుయెవ్వరునశత్రువులులేరు. జైస్రాయిలిన్లిత్గో నాకుపరమమిత్రుడు. ఆయననేఅవిషయమునుడిగి తెలుసుకొనవచ్చును. కేవలం అంగ్రమానుతో నాకున్నసన్నిహితత్వము ఏ భారతీయునితోను లేదన్న, అతిశయోక్తిగాదు. ఈ విధముగా పాశ్చాత్యదేశంలో మిత్రులెందరో ఉన్నారు. వారికినాపైగలవిశ్వాసముపోవునని నా క్రమశ నేను అంత రాష్ట్రము చంపుకొనలేను. నేను ప్రపంచానికంతటికిని రొమురుదిగి రేయికాకినై పోరాడవలసి యుండునని నాఅంతరాత్మ ప్రబోధించుచున్నది. నేనుభగవంతునిసృష్టించిన అయుతప్రమాణమంతయును గడుపవలెననియేకోరదను. కానిఅంతకాలముబ్రతుకుపనిలేదు. నేను పోయినతరువాత భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చును. భారతదేశానికేకాదు ప్రపంచానికంతటికిని స్వాతంత్ర్యముకలుగును. ఇంగ్లాండు అమెరికాలుఅయినను స్వతంత్రదేశాలు కావు.

కాంగ్రెసు ప్రారంభమైనప్పటినుండియు అహింసామార్గమునే అవలంబించుచున్నది. కాంగ్రెసు నామటుకునను అహింసాసిద్ధాంతము ఒక సాధనముగానైనను అవలంబించవలెనని నాకు తెలుసును. చాలమంది తద్విరుద్ధముగా సంచరించవచ్చును. ఆయినను అహింసతో సంబంధములేకుండ అందరిని నేనునమ్ముచున్నాను. అనమ్మకమే నా జీవితపరమార్థము. కాంగ్రెసు మొదటినుండియు స్వరాజ్యమును దౌర్జన్యరాహిత్యమార్గముననే సంపాదింపగోరెను.

ఇపుడునిర్ణయించువారందరును ఇంగ్లీషువారు మిత్రమండలిరాజ్యములవారు ఒక్కసారి అంతర్దృష్టితో ఆత్మపరీక్ష చేసుకొనవలెనని కోరుచున్నాను. స్వాతంత్ర్యముకొరకెవనికోరుటలో కాంగ్రెసుచేసిన నేరమేమి? అట్లుకోరుటతప్పా? అసంస్థయందలిఅపనమ్మకము ఉండుటన్యాయమా! ఇంగ్లీషువారాధినముగా అపనమ్మకముతో ఉండరాదుకొందురు. ఆ మెరికాఅధ్యక్షుడు, చైనాదేశాధిపతి, చియాంగ్ కేషేక్ నాలపటోగూడ అట్లు అనుకొనరుకొందురు. బ్రిటిషురాజ్యతంత్రముచే నాకు తోగౌరవమున్నది. దానితోనే వారింతకాలము తమసామ్రాజ్యమును పట్టుకొని వచ్చుచున్నారు. ఇప్పుడుఇతరులుగూడ అపాకమునేర్చుకొని దానిని దగ్గరలో పెట్టుచున్నారు. మిత్రమండలిరాజ్యాలన్నియున్నను కాదనినను భారతదేశమంతటి గూగూడ నేనుచేసెదప్పనినను అగుపడిలేదు. ముందుకుఅడుగవేసినదే. ఇట్లు చేయుటవలన భారతదేశముకోసమే కాదు. ప్రపంచమంతటికోసమే.

బ్రిటనుపీనాదేశములప్పుడును ఎన్నోచేసినది. అయినను మేముదోగపాటుపొందను. మేమింతవరకును గౌరవముగాప్రవర్తించితిమి. ఇప్పుడుగూడఅంతే. ఇందులోఅప్పుడుగాని యిప్పుడుగానియుద్ధప్రయత్నాలలో ప్రభుత్వమును చికాకుపరిచేది-లేదులేదు.

బ్రిటనుప్పుమిత్రమండలిరాజ్యాలును భారతదేశానికిస్వాతంత్ర్యమిచ్చి తమనుద్దేశ్యములను నిల్పించుటకుసదవకాశము యిప్పుడు లభించినది. ఈఅవకాశముజారవిడిచిరా మరలయింకొకస్థితిరాదరములోరాదు. భారతదేశముపట్లవారు చూపుచున్నస్తిత్వకాలవలెకోలోయినని చరిత్ర తంథాటించుచున్నది. ప్రపంచమంతయును నేనురిమముచున్నాను. నేనుకాంగ్రెసుద్వారా స్వాతంత్ర్యము తెచ్చెదననిశపథముచేసితిని. కాంగ్రెస్సుంది చేసితినిను. లేదాఅంతరించిపోవుదు"

శ్రీబిరారుయువరాణి నగరసంరక్షణ మహిళాదళము

బుల్లెటిన్ నెం 32

దళమునుచేరుటకు అర్హతలేని పంద్రెండేండ్లు మొదలు పదహారేండ్లవయస్సుగల బాలికలకొరకు ఒకజూనియర్ బ్రాంచి స్థాపించబడెను. ఈబాలికలు ఆపత్కాలములో తమతమ ఇండ్లలో సహాయపడుటకు శిక్షణమును పొందగోరిరి.

ఈజూనియర్ సభ్యురాండ్రు సభ్యత్వమునకై సాధారణ ఏ ఆర్. పి టెస్టును, ఏ. ఆర్. పి. యందలి "బేసిక్" కోర్సులను, ప్రథమచికిత్సను హోమ్ నర్సింగును నేర్చుకొనవలెను.

బుల్లెటిన్ నెం 33

ఇప్పటికి మూడులనెలక్రిందట ఘనత వహించిన శ్రీబిరారు యువరాణీగారు ఆమె నగరసంరక్షణ మహిళాదళమును ప్రవేశించవలసినదని విజ్ఞప్తి గావించిరి. సాధారణ ఏ. ఆర్. పి. కోర్సు తెలిసియుండుట అవసరము. సభ్యులు ఏ.ఆర్. పి. యొక్క అడ్వాన్సుకోర్సును, ప్రథమచికిత్సయు, హోమ్‌నర్సింగును నేర్చుకొనవచ్చును. పెక్కులు మహిళామణులు దళమును ప్రవేశించిరి.

ఏ. ఆర్. పి. A- 79* B-10, C-25
ప్రథమచికిత్స A- 178* B-145- C-73
నర్సింగు A- 17-, B- 73
(హాస్పిటల్ అనుభవముతో సహా)
*సెంట్ జాన్ యాంబులెన్సు అసోసియేషన్ సర్టిఫికెట్లు.

బుల్లెటిన్ నెం 34

మహబూబియా బాలికలపాఠశాల రాబోవు వారము గైడులకొరకు ఉపయోగింపబడుచుండుటచే ఆగస్టు 10 వ తేదీనుండి ఇంగ్లీషులో ఏ. ఆర్. పి. కోర్సులు జరుగగలవు.

ఇ గ్లీషులో 4 ఉపన్యాసములు ఒక "B" కోర్సు ఆగస్టు 17వ తేదినాడు సాయంకాలము 5గంటలకు మహబూబియా బాలికల పాఠశాలలో ఏ ఆర్.పి.ని గురించి ఇంకను ఎక్కువ తెలిసికొనగోరు వారికొరకు ప్రారంభింపబడును. సెంట్ జాన్ యాంబులెన్సు అసోసియేషన్ వారి పూర్తికోర్సు అభ్యసింపజాలని వారికొరకే కోర్సులు ప్రారంభింపబడుచున్నవి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.